


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గుంటూరు పల్నాడు

శుక్రవారం 01 ఆగస్టు 2025 - పేజీలు 8


# ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద నీరు తాకిడి




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద నీరు తాకింది. దీంతో చాలా వనరుల శాఖ అధికారులు, ప్రకాశం బ్యారేజీ అధికారులు సంయుక్తంగా . 70 గేట్లు ఎత్తి నీటిని దిగువ కు గురువారం విడుదల చేశారు. ఈ నీరు బ్యారేజ్ కి దిగువ నుండి బంగాళాఖాతంలో కలుస్తుంది. వందలాది టీఎంసీల నదీ జలాలు సముద్రంలో కలవడం ఏటా జరుగుతూనే ఉంది. పులిచింతల ప్రాజెక్టు నుంచి విడుదలైన 3..02 లక్షల క్యూసెక్కుల వరద నీరు గురువారం సాయంత్రానికి ప్రకాశం బ్యారేజీకి చేరుతుందని ఎన్టీఆర్‌జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఇప్పటికే పులిచింతల ప్రాజెక్టులో. వరద నీరు పుష్కలంగా చేరి ప్రాజెక్టు నిండుకుండలా తొణి కిసలాడుతోంది. ఈ వరద ప్రవాహం మరో రెండు రోజులు పాటు కొనసాగే అవకాశం ఉందని అధికారులు కృష్ణా నదికి ఎగువన కురుస్తున్న భారీ వర్షాల వరద నీరుతో కృష్ణానది పరవళ్ళు తొక్కుతోంది. లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. 24గంటల పర్యవేక్షణకు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఇప్పటికే జిల్లా కలెక్టర్ ప్రకటించారు.. ప్రకాశం బ్యారేజీని జలవనరులశాఖ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.

- **70 గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన అధికారులు**
- **అడుగు మేడలో 55 గేట్లు ఎత్తివేత**
- **రెండు అడుగుల్లో 15 గేట్లు ఎత్తివేసిన అధికారులు**
- **పులిచింతల ఫుల్**

విజయవాడ నగరంలో 43 లోతట్టు ప్రాంతాలను గుర్తించినట్టు అధికారులు వెల్లడించారు. ప్రకాశం బ్యారేజీలో ప్రస్తుతం 55 గేట్లను ఒక అడుగు మేర, 15 గేట్లను రెండు అడుగుల మేర ఎత్తి60 వేల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి.. ఈస్ట్, వెస్ట్ కెనాల్స్ ద్వారా 14వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మరో 24 గంటల్లో బ్యారేజీకి వరద నీటి తాకిడి ఎక్కువగా ఉండే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

**పులిచింతల ఫుల్...** మహారాష్ట్ర, కర్ణాటక యువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణా నదికి భారీగా వర్ధనీరు వచ్చి పడుతోంది. దీంతో ఇప్పటికే నాగార్జునసాగర్ నిండిపోయింది. ఇగో నుంచి వస్తున్న వరద నీటితో పులిచింతల ప్రాజెక్టు నిండు కుండలా వరద నీటితో తొణి సలాడుతోం 41.58 టీఎంసీల నీరు చేరడంతో 12 గేట్లను మూడు అడుగులకు ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్టు దిగువనున్న ప్రకాశం బ్యారేజీకి విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో 3,01,167 క్యూసెక్కులు ఉంది. గంట గంటకూ సాగర్ నుంచి ప్రవాహం పెరుగుతోందని పులిచింతల ప్రాజెక్టు అధికారులు తెలిపారు. జూలై ఆఖరుకే పులిచింతల ప్రాజెక్టు నిండటం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భారీగా వరద వస్తుండటంతో ప్రకాశం బ్యారేజీ 70 గేట్లను ఎత్తి సముద్రంలోకి నీటిని విడుదల చేస్తున్నారు. నదీ తీరాల గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ వద్ద ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో 94,679 క్యూసెక్కులు ఉందని, ఇది 3 లక్షల క్యూసెక్కులకు చేరే అవకాశం ఉందని తెలిపింది. కాగా.. శ్రీశైలం డ్యాంకు వరద పోటెత్తుతోంది. జూరాల, సుంకేసుల నుంచి 2,89,670 క్యూసెక్కుల వరద శ్రీశైలంలోకి వచ్చి చేరుతోంది. దీంతో 8 స్పిల్‌వే గేట్ల ద్వారా దిగువకు 2,16,520 క్యూసెక్కులు, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 20 వేల క్యూసెక్కులు, ఎడమ

మిగతా 3లో

## ప్రతి ఇంటికీ పెద్ద కొడుకు చంద్రబాబు



### పింఛన్లు పెంచి అవ్వతాతలకు ఆసరాగా నిలిచారు
### రాష్ట్రంలో విద్య, వైద్యానికి పెద్దపీట
### గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** పింఛన్ల ద్వారా అవ్వతాతలను సీఎం చంద్రబాబు నాయుడు పెద్దకొడుకులా ఆదుకుంటున్నారు. ఎవరి మీద ఆధారపడకుండా ప్రభుత్వం ద్వారా వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. ఆస్పత్రుల్లో వసతులు కల్పించి పేదల వైద్యానికి పెద్ద పీట వేస్తున్నారు. అందుకే ప్రజలంతా పెద్ద మనసుతో ప్రభుత్వాన్ని అక్కున చేర్చుకుంటున్నార”ని

మిగతా 3లో

## ప్రతి ఒక్కరూ ఆదర్శ గ్రామం కోసం కృషి చేయండి

**చేబ్రోలు, మేజర్ న్యూస్:** స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ్ -2025 కేంద్ర బృందం మండలంలోని వేజెండ్ల గ్రామం లో గురువారం పర్యటించారు . ఈ పర్యటన సందర్భముగా టీం సభ్యులు రవి వర్మ , జి సాయికుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆదర్శ గ్రామం కోసం సహకరించాలని కోరారు. ప్రతి గ్రామం ఆదర్శ గ్రామం చేయటమే లక్ష్యంగా పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టి క్షేత్రస్థాయి పరిశీలనలు నమోదు చేయడం , ఉన్నత అధికారులకు పంపటం జరుగుతుందని అన్నారు . ఈ సందర్శనలో ప్రభుత్వ కార్యాలయాల్లోనూ ఇతర ప్రైవేటు సంస్థలలోనూ హొటల్స్ లోనూ ఆసుపత్రులలో ఒక జత చెత్త వేసే డబ్బాలు , మరుగుదొడ్డి , హ్యాండ్ వాష్ సౌకర్యం సబ్బు సౌకర్యం



మిగతా 3లో

## చిరంజీవి జన్మదినోత్సవ వారోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



**గుంటూరు, మేజర్ న్యూస్:** మెగాస్టార్ డాక్టర్ చిరంజీవి జన్మదినం పురస్కరించుకొని అఖిలభారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల రవీంద్ర బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చిరంజీవి జన్మదిన వారోత్సవాల పోస్టర్ ని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావులు గురువారం పోస్టర్ను ఆవిష్కరించారు. జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శిఖా బాలు, జిల్లా సంయుక్త కార్యదర్శి కాటూరి శ్రీను,కిషోర్,గిడుదురు సత్యం,ముఖమాటం రమేష్, శరత్,తోట దిలీప్ పాల్గొన్నారు..

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే యరపతినేని : జూలకంటి



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** గుంటూరులోని అమరావతి రోడ్డులో గల బండ్లమూడి గార్డెన్స్ "వేదిక ఫంక్షన్ హాల్" నందు పల్నాడు జిల్లా ఎలక్ట్రికల్ ఎస్. ఈ డా. పత్తిపాటి విజయ్ కుమార్ – సత్య సుధ కుమార్తె డా. మణిదీప్తి వివాహమునకు ముఖ్య అతిథిగా పాల్గొన్న గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి విచ్చేసి నూతన వధూవరులు డా. మణిదీప్తి – డా. విజ్ఞాన్ తరుణ్‌లను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు.

## చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించం : ఎస్పీ

### – పోలీసుల ఆకస్మిక వాహన తనిఖీలు

**గుంటూరు జిల్లా క్రైం, మేజర్ న్యూస్ :** చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ స్పష్టం చేశారు. బుధవారం రాత్రి గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు నగరంలోని ఈస్ట్, వెస్ట్ మరియు సౌత్ పోలీస్ సబ్ డివిజన్ల పరిధిలోని 08 ప్రాంతాల్లో పోలీసులు ఆకస్మిక వాహన తనిఖీలు చేపట్టడం జరిగింది. ఈ తనిఖీల్లో 07 మంది డీఎస్పీలు, 12 మంది సీఐలు, 16 మంది ఎస్సైలు, మరియు 120 మంది పోలీస్ సిబ్బందితో కలిపి మొత్తం 155 మంది సిబ్బంది పాల్గొన్నారు. ఎం.టీ.బీ సెంటర్, కమ్యూనిస్టు బొమ్మ సెంటర్, చుట్టుగుంట సెంటర్, చిల్లీస్ సెంటర్, గుజ్జనగుండ్ల, సిమ్స్ కాలేజీ సెంటర్, మదువన్ హొటల్ వద్ద తనిఖీలు జరిపారు. ఈ తనిఖీలలో ప్రధానంగా వాహనాల అస్తవ్యస్త పార్కింగ్... మైనర్ డ్రైవింగ్ / రాష్ డ్రైవింగ్ / బైక్ రేసింగ్, ట్రిపుల్ రైడింగ్, నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపించడం, హెల్మెట్ లేకుండా, మద్యం సేవించి వాహనం నడపడం పై దృష్టి సారించారు. తనిఖీలను ఎస్పీ స్వయంగా పర్యవేక్షించి, పోలీస్ అధికారులకు సూచనలు ఇచ్చారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారి మీద, అలాగే రాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్ వంటి ఘటనలపై కేసులు



నమోదు చేసి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (ఏఆర్) ఏ. హనుమంతు, డీఎస్పీ అబ్దుల్ అజీజ్ (ఈస్ట్), డీఎస్పీ అరవింద్ (వెస్ట్), డీఎస్పీ శివాజీరాజు, (సీసీఎస్), డీఎస్పీ రమేష్ (ట్రాఫిక్), డీఎస్పీ భానోదయ (సౌత్), డీఎస్పీ శ్రీనివాస రెడ్డి, (విమెన్స్ పీఎస్), డీఎస్పీ ఏడుకొండల రెడ్డి (ఏఆర్), పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెనాలిలో మరో గంజాయి ముఠా గుట్టురట్టు

### – 13 మందిని అరెస్ట్ చేసిన రూరల్ పోలీసులు

**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి రూరల్ పోలీసులు మరో గంజాయి ముఠా గుట్టు రట్టుచేశారు. తెనాలి, కొల్లిపర ప్రాంతాల్లో గంజాయి విక్రయం, గంజాయి సేవిస్తున్న 13 మందిని పోలీసులు అరెస్టు చేశారు. తెనాలి రూరల్ సర్కిల్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పి బి జనార్ధనరావు నిందితుల వివరాలను వెల్లడించారు. నిందితుల్లో విశాఖపట్టణం, మంగళగిరి, రేపల్లె, కొల్లిపర గ్రామాలకు చెందిన 13 మంది ఉన్నారని డిఎస్పి తెలిపారు. విశాఖ ఏజెన్సీ నుండి గంజాయి తీసుకువచ్చి చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి ఇక్కడ విక్రయాలు చేస్తున్నారని తెలిపారు. కొల్లిపరకు చెందిన మల్లోల శోభన్ బాబు, యర్రు శశికుమార్, మండ్రు రాజ్ కుమార్, ఆరే ఆదిత్య, పాముల రుషిబాబు, అమిరే ఆనంద్ కిషోర్, ఖాజాకు చెందిన కారంకి నిఖిల్ కుమార్‌లు గంజాయి విక్రయాలు చేస్తున్నట్లు గుర్తించామన్నారు. వీరి వద్ద కొల్లిపర మండలానికి చెందిన పోకూరి శ్రీను, గరిక గోపీనాథ్, మేడా ప్రవీణ్, దాసరి చేతస్, రేపల్లెకు చెందిన విద్యార్థి కొసరాజు రోహిత్, కేఎల్ యూనివర్సిటీలో చదువుతున్న విశాఖకు చెందిన కొచ్చెర్ల సత్య సాయి చక్రవర్తి గంజాయి కొనుగోలు చేసి సేవిస్తున్నట్లు గుర్తించామన్నారు. వైజాగ్ చుట్టూ ప్రక్కల ప్రాంతాల నుంచి కొనుగోలు చేసి ఇక్కడ అమ్ముతున్నారని, 15 గ్రాములు ఒక్కో ప్యాకెట్ రూ. 500కు కొల్లిపర, తెనాలి, పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నారని డీఎస్పీ తెలిపారు. వైజాగ్ నుంచి 10 కేజీలు తెచ్చారని, 5 కేజీలు వేరే వాళ్లకు విక్రయించారని, మిగతా 5 కేజీలు అమ్మకానికి పెట్టారని తమ విచారణలో తేలిందన్నారు. గంజాయి కేసులో



విద్యార్థులు, ఉద్యోగులు ఉంటే కోర్టులు చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రజలు గంజాయి సేవించే వారి సమాచారం తమకు అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. గంజాయి అమ్మిన కొన్నా, పిడి యాక్ట్ వేస్తామని డిఎస్పి హెచ్చరించారు. తెనాలి ప్రాంతాల్లో 10 మందికి పీడీ యాక్ట్ పెట్టబోతున్నామని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలు గంజాయి బారిన పడకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. నిందితులను అరెస్టు చేసిన రూరల్ సీఐ ఉమేష్, తెనాలి రూరల్ ఎస్సై ఆనంద్, కొల్లిపర ఎస్సై కోటేశ్వరరావు, ఆయా స్టేషన్ల సిబ్బందిని డిఎస్పీ అభినందించారు.

## గ్రామాలలో మలేరియా నివారణ చర్యలు





**యడ్లపాడు, మేజర్ న్యూస్ :** మలేరియా వ్యాధి నివారణలో భాగంగా మండలంలోని యడ్లపాడు, మైదవోలు, జగ్గాపురం బావులు మరియు చెరువులలో గంబూసియా చేపల పిల్లలను వదిలే కార్యక్రమం ఆరోగ్య శాఖ ద్వారా గురువారం నిర్వహించబడింది. దోమల లార్వాలను తినే లక్షణం కలిగిన ఈ చేపలు దోమల పెరుగుదలను నియంత్రించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. ఈ చేపలు నీటిలో పెరిగే దోమల లార్వాను తినడం ద్వారా మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల వ్యాప్తిని తగ్గించడంలో సహాయపడతాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. భరద్వాజ, వైద్యాధికారి పున్నారావు, మండల సామాజిక ఆరోగ్య అధికారి రాజశేఖర్, ఆరోగ్య పర్యవేక్షకులు మరియు రిజ్వాన్ బాషా, ఆరోగ్య కార్యకర్త లు నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు కార్యక్రమాన్ని అభినందించారు. ఇటువంటి చర్యలు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో సహాయకరమవుతాయని వారు అభిప్రాయపడ్డారు.

## ఘనంగా రామ్ రాజ్ కాటన్ స్టోర్ ప్రారంభం


**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట అరండల్ పేట మోర్ సెంటర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రామ్రాజ్ కాటన్ వస్త్ర దుకాణాన్ని గురువారం ఉదయం ఘనంగా ప్రారంభించారు. నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు స్టోర్ ని ప్రారంభించారు. తెలుగుదేశంపార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి స్వాతిచౌదరి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ ఈ షోరూమ్‌లో నాణ్యమైన కాటన్ వస్త్రాలు, సంప్రదాయ మరియు ఆధునిక డిజైన్‌లతో కూడిన దుస్తులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. రామ్ రాజ్ బ్రాండ్, తమ నాణ్యత మరియు విశ్వసనీయతకు ప్రసిద్ధి చెందిందని. స్థానికులకు ఉపాధి అవకాశాలను కల్పించే లక్ష్యంతో ఈ షోరూమ్ స్థాపించబడిందని అన్నారు దీనిని విజయవంతం చేయాలని కోరుకుంటున్నానని. రామ్ రాజ్ కాటన్ షోరూమ్ స్థానిక వస్త్ర వ్యాపార రంగంలో కొత్త ఒరవడిని సృష్టించనుందని అన్నారు.. ఈ సందర్భంగా రామ్రాజ్ కాటన్ స్టోర్ నిర్వాహకులు వేముల వెంకటేశ్వరరావు, డాక్టర్ కస్తూరి విషాల్, కటకం జగదీశ్వర్ మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి వారసత్వ విలువలను పెంచే నాణ్యమైన వస్త్రాలను అందించాలనే ఆశయంతో రామ్రాజ్ వస్త్ర దుకాణాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. వివాహాది శుభకార్యక్రమాలకు అనువుగా అన్ని రకాల రెడీమేడ్, క్లాత్పట్టు వస్త్రాలు స్టోర్లో లభ్యమవుతాయన్నారు. పల్నాడు జిల్లాలో రెండు షోరూమ్లు ప్రారంభించడం సంతోషదా



యకమని చెప్పారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు కొల్లి బ్రహ్మయ్య వాసిరెడ్డి రవీంద్రబాబు, నల్లపాట రామంద్రప్రసాద్, కపలవాయి విజయ్ కుమార్, నగసరపు సుబ్బరాయగుప్తా, ఛాంబర్ అధ్యక్షులు వనమా సాంబశివరావు, రామ్రాజ్ కాటన్ సంస్థ ప్రతినిధులు శశీంద్రన్ నాయర్, ఉదయ్కుమార్, గణేష్ అయ్యర్, పట్టణానికి చెందిన పలువురు వ్యాపార ప్రముఖులు పాల్గొన్నారు.

## దుగ్గిరాల పంచాయతీని ఆకస్మిక తనిఖీ చేసిన పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ

**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని దుగ్గిరాల, చిలువూరు ,తుమ్మపూడి గ్రామ పంచాయతీలను గురువారం పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ తనిఖీ చేశారు. దుగ్గిరాల గ్రామ సచివాలయంలో ఇంటి పన్ను డేటా ఎంట్రీ ను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. పంచాయతీ ఆదాయ వనరులను పరిశీలన చేసి ఆదాయ మార్గాలను పెంచే దిశగా అన్వేషించాలని సెక్రటరీ కె .వివేకానంద, సర్పంచ్ కు సూచించారు. పంచాయతీలో ఇంకను అస్సెస్ చేయవలసిన ఇంటి పన్నులను సత్వరమే కొలతలు నిర్వహించి ఆగస్టు 10వ తేదీ లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. పంచాయతీ రాజ్ ల నిర్వహణపై సంతృప్తిని వ్యక్తం చేస్తూ. సెక్రటరీ కె. వివేకానంద, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## సత్తెనపల్లిలో అనధికార లే అవుట్ల, ప్లాట్ల క్రమబద్ధీకరణ

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** మున్సిపల్ పరిధిలోని అనధికార లేఅవుట్లలో ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని మున్సిపల్ కమిషనర్ యన్. ఆనందకుమార్ తెలిపారు. పట్టణ పరిధిలోని అనధికార లేఅవుట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరించుకొనేందుకు లేఅవుట్ రెగ్యులైజేషన్ స్కీమ్ కోసం ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించిందన్నారు. అనధికారిక లేఅవుట్లలోని ప్లాట్ రిజిస్ట్రేషన్ జూన్ 30వ తేదీ లోపు జరిగి ఉంటే వాటిని క్రమబద్ధీకరించుకునందుకు అవకాశం కల్పించారన్నారు. పట్టణ పరిధిలోని లేఅవుట్ల యజమానులు, ప్లాట్ల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గతంలో 2019 అక్టోబర్ వరకు ఇచ్చిన అవకాశాన్ని మరో ఆరు సంవత్సరాలు పొడిగిస్తూ ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ఈ సంవత్సరం అక్టోబర్ 23 వరకు లే అవుట్ల క్రమబద్ధీకరణకు ఉందని తెలిపారు. క్రమబద్ధీకరణ చేసుకోని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇతర వివరాలకు తమ కార్యాలయంలో పట్టణ ప్రణాళిక విభాగంలో సంప్రదించి పూర్తి వివరాలు




తెలుసుకోవాలన్నారు.

# అర్హులైన ప్రతి రైతుకి అన్నదాత సుఖీభవ అందిస్తాం






### వీడియో కాన్ఫరెన్స్లో స్పష్టం చేసిన సీఎం
### పాల్గొన్న కలెక్టర్, ఇతర అధికారులు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు " అన్నదాత సుఖీభవ " అమలు సన్నద్ధతపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఆర్థిక, రెవెన్యూ, జలవనరులు, వ్యవసాయ శాఖల ఉన్నతాధికారులతో కలసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ అర్హులైన ప్రతీ రైతుకు అన్నదాత సుఖీభవ అందాలని, రైతులకు చేయూతనివ్వడం భారం కాదని , బాధ్యతగా గుర్తు పెట్టుకోవాలని సూచించారు. రైతులకు నిధులే కాదు , నీళ్లూ ఇస్తున్నామన్నారు. ఆగస్ట్ 2న అన్నదాత సుఖీభవ పథకం అమలు కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలని , గ్రామ సచివాలయం నుంచి పంచాయతీలు, మండల కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాల స్థాయిలో ఈ కార్యక్రమం నిర్వహించాలన్నారు. గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేసిందని, నాడు ఆర్థిక విధ్వంసం జరిగిందని, ప్రతీ వ్యవస్థను పునర్నిర్మిస్తూ ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. రైతులకు హామీ ఇచ్చినట్టుగానే 'అన్నదాత సుఖీభవ'ను అమలు చేసి చూపించామన్నారు. పథకాలు అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్నామన్నారు. చేసిన మంచిని ప్రజలకు చెప్పాలని, రాజకీయ నేతలు పాలసీలు మాత్రమే తయారు చేస్తారని వాటిని అమలు చేసేది అధికారులే అన్నారు. వ్యవస్థలో అందరూ జావాబుదారీతనంతో వ్యవహరించాలన్నారు. అన్నదాత సుఖీభవ అందుకునే రైతుల సెల్ ఫోన్లకు ఒకరోజు ముందే 'మనమిత్ర' ద్వారా సందేశాలు వెళ్లాలన్నారు. రైతులు తమ ఖాతాలను యాక్టివేట్ చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ మినీ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ , సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ , సిపిఓ శేషశ్రీ , జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వర రావు , ఎల్ డి ఎం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# కార్పొరేషన్ల పరిధిలో ఆస్తులకు ఆటో మ్యుటేషన్

### నేటి నుండి కొత్త విధానం అమలుకు శ్రీకారం
### అవకతవకలు, ఆలస్యానికి చెక్
### కార్పొరేషన్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** రాష్ట్రంలో 17 కార్పొరేషన్లలో ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం సరికొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. నేటినుండి రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్లలో ప్రజా ఆస్తులకు ఆటో మ్యుటేషన్. పద్ధతిని అమలు చేయబోతున్నారు. దీంతో పట్టణాల్లో తరచూ వస్తున్నా ఆస్తుల వివాదం ఫిర్యాదులకు చెక్ పెట్టవచ్చునని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే ఈ విధానంపై సబ్ రిజిస్ట్రార్లకు, ఆయా పరిధిలో కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బం దికి ఉన్నతాధికారులు శిక్షణ ఇచ్చారు. ఆస్తుల మార్పునకు, అవినీతి వ్యవహారాలకు చెక్ పెట్టేందుకు కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యల వల్ల ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. ముందుగా రాష్ట్రంలోని 17 కార్పొరేషన్లలో ఆస్తులకు 'ఆటో మ్యుటే షన్' విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఆ తరువాత రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాంతాల్లో ఈ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించారు.



**ఆస్తులకు ఆటో మ్యుటేషన్**

ఆటోమ్యుటేషన్‌పై కార్పొరేషన్ సిబ్బందికి శిక్షణ కూడా ఇచ్చారు.

ఆగస్టు 1 నుంచి కార్పొరేషన్లలో అమలు చేస్తారు

**ఆటో మూటేషన్ విధానం వల్ల రిజిస్ట్రేషన్**

రిజిస్ట్రేషన్లు పూర్తయిన వెంటనే పేరు మార్పు వస్తుంది. ఈ విధానాన్ని పటిష్టవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

దీంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతంతోపాటు, సమయం ఆదా అవుతుంది. ఈ విధానం ఇప్పటికే విజయవాడ నగరంలో విజయవంతం కావడంతో తొలుత అన్ని కార్పొరేషన్లలో ఆగస్టు 1 నుంచి అమల్లోకి తెస్తున్నారు. ఒంగోలు , గుంటూరు కార్పొరేషన్‌లో ఇప్పటికే అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా. నిర్వహించారు.

**ఇప్పటి వరకు ఇలా..**

ఆస్తులు కొనుగోలు చేసిన తర్వాత వారి పేర్లపై హక్కులను బదలాయించడం కోసం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ముగుస్తుంది.. ఆతర్వాత కార్పొరేషన్ కార్యాలయానికి వెళ్లాలి. ఇంటి, కొళాయి పన్ను రశీదుల్లో పేరు మార్పు కోసం మార్కెట్‌లో ఆ ఆస్తి విలువలో ఒక శాతం మ్యుటేషన్ ఫీజుగా చలా నా చెల్లించి సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. సచివాలయంలో డాక్యుమెంట్లు పొందుపరచిన తర్వాత ఆర్ఐ, ఆర్వో లాగిన్‌లలో ప్రక్రియ పూర్తయి చివరికి కమిషనర్ లాగిన్‌కు చేరుతుంది. అందుకోసం రోజుల తరబడి తిరగడంతోపాటు రెవెన్యూ సెక్షన్ అధికారు లను ప్రసన్నం చేసుకోవాలి, అవసరమైతే వారడిగినంతా చెల్లించుకోవాలి. ఇప్పటి వరకు ఉన్న నిబంధనల ప్రకారం 14 రోజుల్లో ఈ మొత్తం ప్రక్రియ పూర్తికావాల్సి ఉంది. అయితే రెవెన్యూ సిబ్బంది ఆశీస్సుల కోసం రోజులు, నెలల తరబడి కూడా తిరగాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ఆటో మ్యుటేషన్‌తో ఆ కష్టాలు తీరనున్నాయి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆస్తి బదలాయింపుతోనే అన్ని ప్రక్రియలు ఆటోమేటిక్‌గా పూర్తవుతాయి.

**సరికొత్త పద్ధతి ఇలా. ఉంటుంది..** ఆటో మ్యుటేషన్ అందుబాటులోకి వస్తే ఆస్తి కొనుగోలు చేసిన వ్యక్తి మ్యుటేషన్ కోసం కార్పొరేషన్ కార్యాలయానికి రావాల్సిన అవసరం లేదు. రిజిస్ట్రేషన్ సమయంలోనే ఆస్తి విలువలో ఒక శాతం చలనా చెల్లిస్తే చాలు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోనే ఆ ప్రక్రియ పూర్తవుతుంది. రిజిస్ట్రేషన్ ఆన్‌లైన్‌లో జరగ్గానే ఆటోమేటిక్‌గా ఆ డాక్యుమెంట్‌లు నేరుగా కమిషనర్ లాగిన్‌కు చేరుతాయి.ఆయన పరిశీలించి ఓకే చేసిన వెంటనే ఆస్తిని కొనుగోలు చేసిన యజమాని పేరుపైనే ఆన్‌లైన్‌లో మారిపోతుంది.ఇందుకు సంబంధించి ఆయా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సాఫ్ట్‌వేర్ ఇన్‌స్టాలేషన్ జరగాల్సి ఉంది. అందుకోసం ప్రభుత్వ శాఖ నుంచి సబ్ రిజిస్ట్రార్‌లు, కార్పొరేషన్ అధికారులకు మౌఖిక ఆదేశాలు అందాయి. దీనిపై కార్పోరేషన్లలో సిబ్బందికి ఆయా కమీషనర్లు శిక్షణ ఇచ్చారు.. ఈ శిక్షణలో సబ్ రిజిస్టార్లు సిబ్బందికి సాంకేతిక సలహాలు అందజేశారు.

**ఆగస్టు 1 నుండి ఆస్తులకు ఆటో మ్యుటేషన్ అమలు**

రాష్ట్ర ప్రభుత్వం ఆగస్ట్ 1 నుండి ఆస్తులకు ఆటో మ్యూటేషన్ అమలు చేయనున్నదని, నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయా కార్పొరేషన్లు ప్రజలను కోరారు . ఈ విధానాన్ని ఇప్పటికే విజయవాడలో అమలుచేయగా అక్కడ సత్ఫలితాలు రావడంతో రాష్ట్రంలోని 17 కార్పొరేషన్లలోనూ ఆగస్ట్ ఒకటి నుంచి ఆస్తులకు ఆటో మ్యుటేషన్ విధానం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీస్తుంది. ఆస్తులకు ఆటోమ్యుటేషన్ విధానంతో రిజిస్టేషన్ ప్రక్రియ వేగంగా పూర్తి కావటంతో పాటుగా సమయం కూడా ఆదా అవుతుందన్నారు. ఇప్పటి వరకూ ఆస్తుల మ్యుటేషన్ (ఆస్తుల బదలాయింపు) కోసం, ఆస్తులు కొనుగోలు చేసిన తర్వాత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టేషన్ చేసుకున్న అనంతరం కార్పొరేషన్ ఆఫీసులో ఇంటి పన్ను, కుళాయి పన్నుపేరు మార్పు కోసం మ్యుటేషన్ ఫీజుగా చలానా చెల్లించి, వార్డ్ సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలి. సచివాలయంలో డాక్యుమెంట్లు పొందుపరచిన అనంతరం, ఆర్ఐ, ఆర్వో లాగిన్, ఆ తర్వాత కమిషనర్ లాగిన్ వద్దకు దరఖాస్తు చేరుతుందన్నారు. ఈ ప్రక్రియ పూర్తి కావటానికి చాలా సమయం పడుతుందని, ప్రస్తుతం అమలు చేయనున్నఆటో మ్యుటేషన్ విధానంతో కార్పొరేషన్ ఆఫీసు చుట్టూ తిరగాల్సిన పని ఉండదని, ఆస్తుల కొనుగోలు తర్వాత సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ చేసుకునే సమయంలోనే రిజిస్ట్రార్ ఆఫీసులోనే మ్యుటేషన్ ప్రక్రియ పూర్తవుతుంది.. దీని వలన సమయం ఆదా కావటంతో పాటుగా కార్పొరేషన్ ఆఫీసు చుట్టూ తిరగాల్సిన పని లేకుండా పోతుంది.

## ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద నీరు తాకిడి

**మొదటిపేజి తరువాయి**

గట్టు విద్యుత్ కేంద్రం ద్వారా 33,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం ద్వారా 30,643 క్యూసెక్కులు మొత్తం 3,02,478 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 882.80 అడుగులకు చేరుకుంది. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు 2,82,364 క్యూసెక్కుల వరద చేరుతోంది. 26 గేట్ల ద్వారా 2,65,816 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

## ప్రతి ఒక్కరూ ఆదర్శ గ్రామం కోసం కృషి చేయండి

**మొదటిపేజి తరువాయి**

తప్పనిసరిగా ఉండాలని తెలిపారు . ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇంటి నుండి వెలువడే ఘన వ్యర్థాలను బహిరంగముగా కింద పడకుండా చెత్త బుట్టలో వేసి పంచాయతీకి అందించే విధంగా అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈరోజు బృందం స్కూల్, అంగన్వాడి, పంచాయతీ కార్యాలయం , రిలిజియస్ ప్లేస్ , హెల్త్ సెంటర్ ప్రభుత్వ సంస్థల తోపాటు గృహాలను సందర్శించి శానిటేషన్ సంబంధించిన అంశాలను పరిశీలించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ సంస్థలు, వ్యక్తిగత గృహాలలో మరుగుదొడ్డి , ఘన వ్యర్థాల నిర్వహణ, ద్రవ వ్యర్థాల నిర్వహణను పరిశీలించి పౌర సమాచారాన్ని సేకరించడం జరిగిందని చెప్పారు . గ్రామంలో సానిటేషన్ కి సంబంధించినటువంటి రికార్డులను తనిఖీ చేయటం జరిగిందని అన్నారు . ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ అండ్ కమ్యూనికేషన్ ( ఐ ఈ సి) పోస్టర్ , బహిరంగ మల విసర్జన రహిత విలేజ్ బోర్డ్ ప్రతి గ్రామములో ఏర్పాటు గురించి పరిశీలించడం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో ఏఈఆర్డబ్ల్యూఎస్ పి శ్రీనివాసరావు , పంచాయతీ కార్యదర్శులు ఎస్ వేణుగోపాలరావు , శిరీష , పంచాయతీ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికీ పెద్ద కొడుకు చంద్రబాబు

**మొదటిపేజి తరువాయి**

గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. నగరంలోని 11వ డివిజన్ లో సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. ప్రజలందరినీ పలకరిస్తూ ప్రభుత్వ పాలనపై అభిప్రాయాలు తీసుకున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి లోకేశ్ వంటి వారి నాయకత్వం రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలికిందని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో నందివెలుగు బ్రిడ్జి నిర్మాణం అభివృద్ధికి మైలురాయి అని పేర్కొన్నారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నందివెలుగు బ్రిడ్జి నిర్మాణానికి ఒక్క ఇటుక కూడా వేయలేదని, అభివృద్ధిపై అప్పటి నాయకులకు ఉన్న చిత్తశుద్ధి ఏంటో ప్రజలందరికీ తెలుసునని విమర్శించారు. సీఎం చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సింగపూర్ పర్యటన ద్వారా రాష్ట్రానికి పెట్టుబడుల వరద రాబోతోందని, ఇది రాష్ట్ర భవిష్యత్తుకు దిక్సూచిగా మారనుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్పీ జాదా, మాజీ డిప్యూటీ మేయర్ గౌస్, క్లస్టర్ ఇంచార్జ్ పఠాన్ జమీర్, డివిజన్ అధ్యక్షులు ఉస్మాన్, మజారుద్దీన్, ముజీబ్, మల్లికా, అమనుల్లా ఖాన్, ఇలియాజ్, ఆదిల్, సల్మా, టైలర్ జానీ, శంషుద్దీన్, ఆటో జానీ, దేవా, చిన్న ఇలియాజ్, ఖలీల్ భాయ్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

**బంగారు కుటుంబాలకు అండగా నిలుద్దాం:**

**వైద్యులతో ఎమ్మెల్యే నసీర్ :** బంగారు కుటుంబాలకు అందించే చిన్న సాయమైనా అది వారి జీవన పురోభివృద్ధికి బాసటగా నిలుస్తుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గురువారం పీ-4 కార్యక్రమానికి సంబంధించి మార్గదర్శకులను గుర్తించేందుకుగాను మునిసిపల్ అడిషనల్ కమిషనర్ ఓబులేశుతో కలిసి నగరంలోని వివిధ కార్పొరేట్ హాస్పిటల్స్ వైద్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 25 వేల బంగారు కుటుంబాలను గుర్తించామని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల జీవన ప్రమాణాలు పెంచడమే పీ-4 లక్ష్యమని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో దేశానికే రోల్ మోడల్ గా నిలువబోతోందని పేర్కొన్నారు. ఇలాంటి మహత్తర విజనరీ కార్యక్రమంలో తమ వంతు సాయమందించే అవకాశం రావడం అదృష్టమన్నారు. నిరుపేద కుటుంబాలకు కేవలం ఆర్థికంగానే సాయం అందించాల్సిన అవసరం లేదని, వైద్య పరంగా చేయూతనివ్వడం కూడా పీ-4లో భాగమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు వైద్యుల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడం ద్వారా ఆర్థిక అంతరాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు.

# దోమల నివారణతోనే డెంగ్యూ నిర్మూలన

**– జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారిణి కె. విజయలక్ష్మి**






**మంగళగిరి, మేజర్ న్యూస్ :** దోమల నివారణతో డెంగ్యూ వ్యాధి నిర్మూలన సాధ్యమని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి కె. విజయలక్ష్మి పేర్కొన్నారు. జాతీయ డెంగ్యూ మహోత్సవాల ముగింపు సందర్భంగా గురువారం నగరంలోని ఎంపీడీవో కార్యాలయం తెనాలి రోడ్డు వరకూ నిర్మలా ఫార్మసీ విద్యార్థులతో కలిసి ఆరోగ్య సిబ్బందిర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి కె విజయలక్ష్మి మాట్లాడుతూ... దోమ కుట్టడం వలన డెంగ్యూ జ్వరం వస్తుందని తెలిపారు. ప్రతిఒక్కరూ దోమతెరలను వాడాలన్నారు. డెంగ్యూ లక్షణాలు కనిపిస్తే వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతీ శుక్రవారం డ్రైడే నిర్వహించాలన్నారు. ఇంటిలో వినియోగించని పాత్రల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని, పూలకుండీలు, ఫ్రిజ్‌ల్లో నీటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మలేరియా అధికారి టిఎంకే సుబ్బరాయణం, ఏఎంఓ రాజు నాయక్, ఇందిరా నగర్ మార్కండేయ కాలనీ వైద్యాధికారులు డాక్టర్ పి. అనూష, డాక్టర్ సతీష్, నిర్మల ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రేఖా నరేష్‌బాబు, స్టూడెంట్స్ కోఆర్డినేటర్స్ జి. రాజ రాజేశ్వరి, ఎన్. సుష్మ, ఎస్‌యుఓలు కె. రామరాజు, సుధీర్, సూపర్వైజర్లు సాగర్, సైదులుతో పాటు పలువురు హెల్త్ అసిస్టెంట్లు, హెల్త్ సెక్రటరీలు, ఆశా కార్యకర్తలు, పలువురు జాతీయ సేవా పథకం విద్యార్థులు పాల్గొన్నారు.

# గోవుల తరలింపు ప్రక్రియ పూర్తి

**– నూతన షెడ్డు నిర్మాణానికి శ్రీకారం**



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం పారిశ్రామిక వాడలోని శ్రీకృష్ణానంద ఆశ్రమం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోశాలలో గోవుల తరలింపు ప్రక్రియ పూర్తయింది. ఇటీవల గోశాలలోని ఓ లేగ దూడ మృత్యువాత పడటం... గోశాల ఆవరణ అంతా గో మూత్రం, గో పేడతో నిండిపోయి దుర్వాసన వెదజల్లడంతోపాటు గోవులకు సరైన వసతి సౌకర్యం లేదనే విషయం సామాజిక మాధ్యమాల్లో, వైరల్ కావడంతో పాటు దినపత్రికల్లో కథనాలు సైతం ప్రచురితమయ్యాయి. స్పందించిన సీఎం నారా చంద్రబాబు, రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ లు గోవుల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో స్పందించిన పశుసంవర్ధక శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ, నగర కమిషనర్ అలీం బాషా, తహశీల్దార్ దినేష్ రాఘవేంద్ర గోశాలను సందర్శించారు. గోవులకు సరియైన వసతి సౌకర్యాలు లేక పోవడంతో పాటు గోమూత్రం, గో పేడతో పరిసరాలు నిండిపోయి తీవ్ర దుర్గంధం వెదజల్లడం... గోవులు కనీసం సేద దీరెందుకు అవకాశం లేకపోవడాన్ని గుర్తించారు. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో గోశాలలో పేరుకుపోయిన గో మూత్రం, పేడను శుభ్రం చేయించడంతో పాటు గోశాలలోని సుమారు 40 గోవులను సురక్షితమైన రెండు గోశాలలకు తరలించారు. యర్రబాలెం గోశాలలో గోవులకు మౌలిక వసతి సౌకర్యాలు కల్పించే వరకు గోవులను పంపే ప్రసక్తే లేదని నిర్వాహకులు సతీష్ కు అధికారులు తేల్చి చెప్పారు. దీంతో నిర్వాహకుడు సతీష్ గోశాలలో రేకుల షెడ్డు నిర్మాణంతో పాటు ప్లాట్‌ఫాం నిర్మాణ పనులకు ఎట్టకేలకు శ్రీకారం చుట్టారు. వీలైనంత త్వరలోనే నిర్మాణ పనులను పూర్తిచేసి తిరిగి గోవులను తమ గోశాలకు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారు. గోవుల సంరక్షణకు చర్యలు తీసుకున్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ తో పాటు సంబంధిత శాఖల అధికారులకు, మీడియా మిత్రులకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# జగనన్న వల్లే మంచి జరిగింది



**పెదనందిపాడు, మేజర్ న్యూస్ :** మాకు జగనన్న వలనే మంచి జరిగిందని మరలా అయన పాలన చూడాలని ఉన్నదని పలువురు లబ్ధిదారులు వైసీపీ మండల కన్వీనర్ షేక్ ఖాసీం పీరా ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం మండల పరిధిలోని అబ్బినేనిగుంటపాలెం, గోరిజవోలుగుంటపాలెం, రావిపాడు, గోగులమూడి గ్రామాల్లో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మండల కన్వీనర్ ఖాసీం పీరా ku గ్రామస్తులు తమ సమస్యలు చెప్పుకున్నారు. కనీసం రైతుల గోడు పట్టించుకొనే నాధుడే లేడని, పొగాకు వేసి అప్పుల పాలయ్యమని ప్రభుత్వం పై ఆక్రోషం వెళ్ళగక్కారు. ఈ సందర్భంగా ఖాసీం పీరా మాట్లాడుతూ ప్రజా సమస్య లు తెలుసుకోవడం కోసం మరియు ప్రభుత్వం వైఫల్యాలు గురించి తెలియజేయడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని మీ సమస్యలను మా అధినేత ద్రుష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేస్తామని అయన వారికి చెప్పారు. అయన వెంట కమ్మ సాంబశివరావు, జంపని సంజీవరావు, దాసరి పద్మారావు, కొండా కృష్ణా రెడ్డి, అల్లడి వెంకటేశ్వర్లు, గేరా గణేష్, బుర్రి కిషోర్, ఉషారాణి, భూషణ్ రాజు, మొవ్వ శ్రీనివాసరావు, చెన్నుపాటి నరసింహా రావు, చింతా శ్రీను పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అప్పులు తీర్చలేక ఇంటి నుంచి వెళ్లిపోయిన అస్లం



**గుంటూరు ఈస్ట్ క్రైం, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలోని బారా ఇమామ్ పంజా కు చెందిన షేక్ అస్లాం ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు, తన కుటుంబ అవసరాల నిమిత్తం కొంత డబ్బులు అప్పు చేశాడు. చేసిన అప్పులు తీర్చలేక తరచూ బాధపడుతూ ఉంటాడని, బుధవారం రాత్రి ఎవరికి చెప్పకుండా ఇంటి నుంచి బయటికి వెళ్లిపోయి ఇప్పటివరకు తిరిగి ఇంటికి రాలేదని తన కుమారుడు షేక్ అనాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు లాలా పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.. అస్లాం ఆచూకీ తెలిసిన యెడల లాలాపేట పోలీస్ స్టేషన్ నందు తెలపాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# కరెంట్ బిల్ ఎగొట్టి పెద్ద మనుషిల చలామణి అవుతున్న మద్దాళి గిరిపై వెంటనే చర్యలు తీసుకోవాలి

**– ముస్లిం సేన రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది షేక్ సుభాని**



**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరుకు చెందిన మద్దాలి గిరికి సంబంధించిన స్పిన్నింగ్ మిల్లుల 42 కోట్ల బకాయిలు పడే వరకు చర్యలు తీసుకోకుండా, వసూలు చేయకుండా నిర్లక్ష్యం వహించిన విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ముస్లిం సేన రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది షేక్ సుభాని ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త, ఉప లోకాయుక్తలకు రిజిస్టర్ పోస్ట్ ద్వారా అధికారిక ఫిర్యాదు చేసినట్లు గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. వ్యాపారం పేరుతో విద్యుత్ మీటర్లు తీసుకుని విద్యుత్ వినియోగించి లక్షలాది రూపాయలు ప్రభుత్వానికి పంగనామం పెట్టిన వ్యక్తుల పట్ల ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో అర్థం కావడం లేదని సదరు వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ ఫిర్యాదులో గుంటూరు వెస్ట్ మాజీ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ రావు కు సంబంధించి విద్యుత్ బకాయిలు రూపంలో రూ. 42 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేయబడిందని వెల్లడించారు. రెండు సంవత్సరాలుగా విద్యుత్ శాఖ అధికారులు ఏ చర్యలు లేకుండా నిర్లక్ష్యం వహించారని తెలిపారు. అధికారుల ఈ నిర్వాకం ప్రజాధనం దుర్వినియోగం అయ్యిందని, సంక్షేమ పథకాలకు ఆటంకం కలిగిందని ఆందోళన వ్యక్తం చేసారు. రాజకీయాలను, పదవులను అడ్డం పెట్టుకుని చట్టాలు అమలు చేయకుండా అడ్డుపడ్డారని వెళ్ళడించారు. దీని వల్ల రాజ్యాంగ నిబద్ధతను క్షీణింపజేసిందని షేక్ సుభాని అభిప్రాయపడ్డారు. ఇప్పటివరకు అధికారులపై ఎలాంటి శాఖాపరమైన చర్యలు లేకపోవడం విచారకరమని, విద్యుత్ చట్టం–2003, రెవెన్యూ రికవరీ చట్టం–1890 కింద బకాయిలను వసూలు చేయడానికి జిల్లా కలెక్టర్ ద్వారా "ఫారం–సి" జారీ చేయాలని, అలాగే బాధ్యత రాహిత్యం చూపిన అధికారులు మీద విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని లోకాయుక్తకి ఫిర్యాదు చేసినట్లు షేక్ సుభాని తెలిపారు.

# మున్సిపాల్టీలో అడుగడుగునా అవినీతి, అక్రమాలు

**– అధికారుల తీరుపై కౌన్సిల్లో సభ్యుల ఆగ్రహం**



**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి పురపాలక సంఘంలో అడుగడుగునా పలు అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయి. సంబంధిత ఉద్యోగులపై చర్యలు తీసుకోకుండా ఎందుకు ఉదాసీనంగా వ్యవహిస్తున్నారంటూ వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ తాడిబోయిన రామయ్య అధికారులను ప్రశ్నించారు. దీనిపై సమాధానం చెప్పేందుకు ఇంచార్జ్ కమీషనర్ లక్ష్మీపతి ఒకింత ఇబ్బంది పడ్డారు. మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని గురువారం చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షతన కౌన్సిల్ హాల్‌లో నిర్వహించారు. సమావేశంలో తెనాలి పట్టణంలోని పలు సచివాలయాల్లో జరిగిన బదిలీల్లో కొందరూ ఉద్యోగులు అవినీతికి పాల్పడ్డారని, దానికి సంబంధించిన ఆధారాలు తమ దగ్గర ఉన్నాయని, ఎందుకు సదరు ఉద్యోగిని సస్పెండ్ చేయారంటూ కౌన్సిలర్ రామయ్య అధికారులను నిలదీశారు. కొందరూ ఉద్యోగులు విధులకు హాజరుకాకపోయిన వేతనాలు ఎందుకు వేస్తున్నారని, వారి పట్ల మీకు అంత ప్రేమ ఎందుకని ప్రశ్నించారు. వెంటనే వాటికి సంబంధించిన రికార్డులు తెప్పించాలని డిమాండ్ చేశారు. తెనాలిలో షాడోల పాలన ఎక్కువైందని, దానిని నియంత్రించాలని సూచించారు. అటెండెన్స్ రిజిష్టర్లు తెప్పిస్తామని ఇన్‌ఛార్జి కమిషనర్ వీఎం. లక్ష్మీపతిరావు హామీ ఇవ్వడంతో ఆయన శాంతిచారు. ఇంతలో కౌన్సిలర్లు అడుసుమల్లి వెంకటేశ్వరరావు, ఆవుల కోటయ్య, గుంటూరు కోటేశ్వరరావులు లేచి వార్డులో పారిశుద్ధ్య పూర్తిగా పడకేసిందని, కనీసం వార్డుకు ముగ్గురు కార్మికులు కూడా పని చేయడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. బదిలీ కార్మికుల పేరిట శానిటరీ ఇన్‌స్పెక్టర్లు దోపిడికి పాల్పడుతున్నారని, కార్మికుల నుంచి నగదు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. వార్డుకు కనీసం ఇద్దరిని కేటాయించాలని కోరారు. 29 కార్మికుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చైర్‌పర్సన్ రాధిక తెలిపారు. త్వరలో పారిశుద్ధ్య సమస్య కొంతమేర పరిష్కారమయ్యే అవకాశం ఉందన్నారు. ఎస్సీ వార్డులంటే చిన్న చూపు ఎక్కువగా ఉందని, తమ వార్డుల్లో ఇంత వరకు ఒక్క అభివృద్ధి పని కూడా జరగడం లేదని వైస్‌చైర్మన్ అత్తోట నాగవేణి, దాసరి వీరవసంతరావులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను ఎందుకు కేటాయించడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్సీ సబ్ ప్లాన్ పథకం ప్రస్తుతం అమలులో లేదని, మున్సిపల్ బడ్జెట్‌లో 14 శాతం నిధులను ఎస్సీ వార్డులకు కేటాయిస్తామని ఎంఈ శ్రీకాంత్ తెలిపారు. ఇంతలో రామయ్య లేగిచి అటెండెన్స్ రికార్డులు పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో జరిగే అవినీతిని అధికారులు కప్పిబుచ్చుతున్నారని, ఉద్యోగులపై చర్యలు తీసుకోకపోతే సహించబోమని హెచ్చరించారు. అనంతరం వైస్‌చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, కౌన్సిలర్లు అన్నాబత్తుని పద్మజ, తాడిబోయిన బ్రహ్మేశ్వరరావు, షేక్ ఇస్మాయేల్, కుర్రా సుజాత, అన్నం పిన్నారావు, బోయపాటి అరుణలు తమ వార్డులో నిలిచిపోయిన అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య నిర్వహణలో నెలకొన్న లోపాలపై అధికారులను నిలదీశారు. బుర్రిపాలెం రోడ్డులో మురుగు కాల్వలపై నిర్మిస్తున్న షాపులపై పలువురు కౌన్సిలర్లు ప్రశ్నించారు. ఆదర్శంగా ఉండాల్సిన అధికారులే కాల్వలను అక్రమిస్తే ఎలా ఉంటూ ప్రశ్నించారు. ప్రజలకు నీతులు చెప్పే అధికారులు ఇలా వ్యవహరించడం సబబు కాదంటూ ధ్వజమెత్తారు. వెంటనే కాల్వలపై నిర్మాణాలు జరగకుండా చూడాలని సూచించారు. దీంతో అధికారులు సమాధానం చెప్పలేక నీళ్లు నమిలారు. కౌన్సిలర్లు తెలియజేసిన సమస్యలను త్వరగా పరిష్కరించాలని చైర్‌పర్సన్ రాధిక ఆదేశించి సమావేశాన్ని ముగించారు. అనంతరం జరిగిన జీరో అవర్ లో పలువురు సభ్యులు తమతమ సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకుని వచ్చారు. ముఖ్యంగా పారిశుధ్యం నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని అధికారుల పనితీరు సరిగా లేదని అసహనం వ్యక్తం చేశారు. పరిస్థితి చక్కదిద్దేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ అధికారుల తీరుపైనా పలువురు కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ తమ వార్డుల్లో పలు అభివృద్ధి పనులకు టెండర్లు కౌన్సిల్ అనుమతి పొందినా పనులు ప్రారంభానికి నోచుకోకపోవడం విచారకరమన్నారు. తమతమ వార్డుల్లో ఏఈ మార్పులను తమ దృష్టికి తీసుకురాక పోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోవాలని అధికారులకు సూచించారు. సమావేశంలో కౌన్సిలర్లు, కో%–%ఆపర్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

## – రాజధాని రైతుకూలీ పింఛన్ల పునరుద్ధరణ – హర్షం వ్యక్తం చేస్తున్న పారిశుధ్య కార్మికులు, అంగన్ వాడీలు, ఆశా కార్యకర్తలు

**మంగళగిరి, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుంది. రాజధాని గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికులకు అంగన్వాడీ కార్యకర్తలకు, ఆశా వర్కర్లకు రాజధాని రైతు కూలీ పింఛన్లను పునరుద్ధరించింది. దీంతో వారు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖాల మంత్రి నారా లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. అమరావతి రాజధాని తొలి నాళ్లలో ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం రాజధాని గ్రామాల్లో రైతు కూలీలు, భూమిలేని పేదలకు ప్రతి నెలా రూ. 2,500 ల చొప్పున పంపిణీ చేసింది. అదే క్రమంలో రాజధాని గ్రామాల్లోని పారిశుధ్య కార్మికులకు, అంగన్వాడీలకు ఆశా కార్యకర్తలకు సైతం రాజధాని రైతు కూలీ పింఛన్లను పంపిణీ చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో అధికారం చేపట్టిన వైకాపా ప్రభుత్వం రైతు కూలీ పింఛన్లను రూ. 5వేలకు పెంచింది. అందులో భాగంగా కొందరి అనర్హులను గుర్తించి రైతుకూలీ పింఛన్లు నిలిపివేసింది. అందులో భాగంగా రాజధాని ప్రాంతంలోని పారిశుధ్య కార్మికులకు, ఆశాలకు అంగన్వాడీలకు సైతం రాజధాని రైతు కూలీ పింఛన్లను నిలిపివేసింది. దీంతో వారు పలుమార్లు తమ సమస్యను నేతల దృష్టికి తీసుకువెళ్లినా రైతు కూలీ పింఛన్లను మాత్రం పునరుద్ధరించలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో తిరిగి అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం పారిశుధ్య కార్మికులకు, అంగనవాడీలకు, ఆశా కార్యకర్తలకు వైకాపా ప్రభుత్వ హయాంలో తొలగించిన రైతు కూలీ పింఛన్లను తిరిగి పునరుద్ధరించింది. ఆగస్టు 1వ తేదీన వీరందరూ రూ. ఐదువేల చొప్పున తిరిగి రైతు కూలీ పింఛన్లు అందుకోనున్నారు. కాగా సాంకేతిక కారణాలవల్ల కొందరి పారిశుధ్య కార్మికులకు, ఆశాలకు అంగన్వాడీలకు రైతు కూలీ పింఛన్ పునరుద్ధరణ కాలేదని, పరిశీలించి వారికి కూడా వీలైనంత త్వరలోనే రైతు కూలీ పింఛన్లను మంజూరు చేయనున్నట్లు సీఆర్డీఏ అధికారులు తెలిపారు.

**పింఛను పునరుద్ధరణ అనుమతి పత్రాల అందజేత...**

మంగళగిరి –తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధి యర్రబాలెం ఒకటవ సచివాలయంలో



గురువారం పారిశుధ్య కార్మికులకు, ఆశాలకు అంగన్వాడీలకు రాజధాని రైతు కూలీ పింఛన్లు, వితంతువుల పెన్షన్ల పునరుద్ధరణకు సంబంధించిన అనుమతి మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టకుందని, వైకాపా ప్రభుత్వ హయాంలో తొలగించిన రాజధాని రైతు కూలీ పింఛన్లను తిరిగి పునరుద్ధరించిందన్నారు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల కొంతమంది పింఛన్లు పునరుద్ధరణ కాలేదని, వారికి కూడా వీలైనంత త్వరితగతిన పింఛన్లను పునరుద్ధరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నీలం అంకారావు, ఆకుల పానకాలరావు, గడదాసు రంగారావు, ఫిరోజ్ ఖాన్, సాలి నరేష్, చింతా జగన్, మిరియాల సత్యనారాయణ, తోట సురేష్, అప్పల శాంతి, జన సేన పార్టీ నాయకులు ఆకుల అజయ్ బాబు, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు వ్యవసాయాన్ని కాపాడుకోవాలి





**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** రైతులు వ్యవసాయం పాడి పరిశ్రమను కాపాడుకోవాలని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. గురువారం నరసరావుపేట మండలం ఇక్కుర్తి గ్రామంలో రామన్న కిసాన్ డ్రోన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడా అరవింద బాబు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై వ్యవసాయక యాంత్రికరణ పరికరాలు అందిస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే ఎన్ ఎఫ్ ఎస్ ఎం పథకంలో ఈ కుర్తి గ్రామానికి చెందిన రామన్న కిసాన్ డ్రోన్ గ్రూప్ కి 80 శాతం సబ్సిడీతో డ్రోన్ పంపిణీ చేశారు. ఈ డ్రోన్ రూ. 9.80 లక్షలు ఖరీదు కాగా, ఇందులో 80 శాతం అనగా రూ. 7.84 లక్షలు సబ్సిడీ పోతుంది. మిగిలిన 20 శాతం అనగా రూ. 1.96 రూపాయలు బ్యాంకు రుణం మంజూరు చేసింది. ఈ విధంగా రైతులకు అన్ని విధాలా కూటమి ప్రభుత్వం మేలు చేస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతు కుటుంబాల్లో నుంచి విద్యార్థులు సాఫ్ట్వేర్ రంగానికి ఆకర్షితులై విదేశాల్లో సెటిల్ అవుతున్నారని. ప్రస్తుతం ఏఐ టెక్నాలజీ రావటం వల్ల సాఫ్ట్వేర్ రంగం కుదేలు అయిందని, సాఫ్ట్వేర్ ఉద్యోగాలు కోల్పోతున్నారని అన్నారు. మనది వ్యవసాయక ఆధారిత దేశం కాబట్టి వ్యవసాయం పాడి పంటలను కాపాడుకోవాలని అన్నారు. ఏడిఏ కెవి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్ఎఫ్ఎస్ఎం కింద రైతులకు 12 క్వింటాళ్ల కందులు, 10 క్వింటాల మినుములు ఉచితంగానూరు శాతం సబ్సిడీ పై అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో శాంతి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుని కుటుంబం పైన దౌర్జన్యం చేసిన అక్రమ వడ్డీ వ్యాపారిని కటినంగా శిక్షించాలి

**పెదకూరపాడు మేజర్ న్యూస్ :**



సత్యసాయి జిల్లా చేనేత కేంద్రమైన ధర్మవరం లో చేనేత కార్మికుడు రమణ కుటుంబం పైన తన అనుచరులతో కలిసి దాడి చేసి హింసించి హత్యాయత్నం చేయబోయిన అక్రమ వడ్డీ వ్యాపారి రాజాను కఠినంగా శిక్షించాలని పల్నాడు జిల్లా జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం అధ్యక్షుడు చిల్లపల్లి సత్యం డిమాండ్ చేశారు. గురువారం పెదకూరపాడు మండలం లగడపాడు గ్రామంలో జరిగిన చేనేత కార్మికుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడు తూ చేనేత కార్మికుడు రమణ దంపతులు ఎంత వేడుకున్నా కూడా మానవత్వం చూడకుండా దారుణంగా హింసించిన వడ్డీ వ్యాపారి మీద హత్యాయత్నం కేసు నమోదు చేయాలని, అధికారులను కోరుతున్నాం అన్నారు. ధర్మవరంలో గత రెండు నెలల వ్యవధిలో ముగ్గురు చేనేత కార్మికులు వడ్డీ వ్యాపారుల ఆగడాలు భరించలేక ఆత్మహత్య చేసుకొన్నారని ఈ విషయం లో కూడ లోతైన దర్యాప్తు చేసి నేరస్థులపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నాం అన్నారు. చేనేత కార్మికుడు రమణ అప్పుగా ఆరు లక్షలు తీసుకొని 100 కి 10 రూపాయల వడ్డీ చెప్పిన నెలకు 60 వేల వరకు చెల్లిస్తూ ఇప్పటికే 15 లక్షల వరకు రమణ కుటుంబం చెల్లించిందని, అయినా వడ్డీ వ్యాపారి దాడిచేశారని ఒక్క ధర్మవరం లోనే కాక రాష్ట్ర వ్యాప్తంగా కూడా అక్రమ వడ్డీ వ్యాపారుల ఆగడాలు భరించలేక చేనేత కార్మికులు ఆత్మహత్య లకు బలై పోతున్నారనీ, రైతాంగానికి తోడ్పాటు అందించిన విధంగానే చేనేత కార్మికులకు రుణమాఫీ సౌకర్యం కనిపించాలని, నూలు పట్టు రాయితీలు ఆదరణ పథకం ద్వారా నాణ్యమైన అధునాతన మగ్గాలు అందించాలని, నేతన్న నేస్తం పథకాన్ని త్వరగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమం లో జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షుడు అనుముల వెంకట్రావు, గ్రామ కమిటీ అధ్యక్షులు బండారు వెంకటేశ్వర్లు, మహిళా కమిటీ అధ్యక్షులు సామ్రాజ్యం, రామారావు, బ్రహ్మయ్య రాములు తిరుపతిరావు పాల్గొన్నారు.

# మిషన్ గ్రీన్ గుంటూరు లోగో డిజైన్లు అందించేందుకు మరో 5 రోజులే గడువు

## – కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**



గుంటూరు నగరపాలక సంస్థ స్వచ్ఛ గుంటూరు – క్లీన్ గుంటూరు కాన్సెప్ట్ లో మిషన్ గ్రీన్ గుంటూరు నినాదంతో లోగో డిజైన్ల కోసం నగర ప్రజలు, స్టేక్ హోల్డర్స్, విద్యార్థులు, వివిధ సంస్థల నుండి డిజైన్ల ఆహ్వానానికి విశేష స్పందన లభిస్తుందని, అయితే లోగోలను ఏఐ టెక్నాలజీతో కాకుండా వ్యక్తిగత నైపుణ్యం కు పదును పెట్టి, గుంటూరు నగరాన్ని ప్రతిబింబించేలా డిజైన్లు రూపొందించి ఆగస్ట్ 5వ తేదీలోపు జిఎంసి వాట్సాప్ నం. 9849908391కు లేదా జిఎంసి మెయిల్ ఐడి mc.guntur@cdma.gov.in కి పంపవచ్చని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పర్యావరణ హిత గుంటూరే లక్ష్యంగా పచ్చదనం పెంపు కోసం ఈ సీజన్ లో 5 లక్షల మొక్కలు నాటడం, పారిశుధ్య పనులలో మెరుగుదల, వ్యర్థాలను తడిపొడిగా వేరు చేసి తీసుకోవడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, నగరంలోకి వచ్చే ప్రధాన మార్గాలు, జంక్షన్లు, ఐలాండ్స్, పార్క్ లు, డివైడర్లపై పచ్చదనం పెంపు వంటి చర్యలు పగడ్బందీగా తీసుకుంటున్నామని, అందులో భాగంగా చేపట్టిన మిషన్ గ్రీన్ గుంటూరుని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా ఆకర్షణీయమైన డిజైన్ తో కూడిన లోగో కోసం ప్రజలు, విద్యార్థులు, స్టేక్ హోల్డర్స్ నుండి డిజైన్ లు ఆహ్వానిస్తున్నామన్నారు. ఆసక్తి కల్గిన వారు తాము రూపొందించిన లోగో డిజైన్ ను సెల్ఫ్ డిక్లరేషన్, పేరు, ఫోన్ నంబర్ వంటి వివరాలతో ఆగస్ట్ 5వ తేదీలోపు పంపవచ్చని తెలిపారు. డిజైన్లను జిఎంసి ఏర్పాటు చేసిన కమిటి ద్వారా పరిశీలించి, ఉత్తమ డిజైన్ ను ఎంపిక చేసి, వారికి నగదు బహుమతితో పాటు జిఎంసి ప్రశంసా పత్రాన్ని కూడా అందిస్తామన్నారు.

# కాప్స్ రాక్స్ పల్నాడు జిల్లా కో - ఆర్డినేటర్‌గా యర్రంశెట్టి మల్లికార్జునరావు



**నకరికల్లు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన నకరికల్లు గ్రామానికి చెందిన యర్రంశెట్టి మల్లిఖార్జునరావు (ఎయిర్ టెల్ మల్లి) పల్నాడుజిల్లా "కాప్స రాక్స్" కో ఆర్డినేటర్‌గా ఎన్నికయ్యారు. గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వ విజయానికి సోషల్ మీడియా వేదికగా కీలక భూమిక పోషించిన కాప్స రాక్స్ పల్నాడు జిల్లా కో ఆర్డినేటర్‌గా నన్ను ఎన్నుకొన్నందుకు యర్రంశెట్టి మల్లి బుధవారం నాడు ఒక ప్రకటనలో సంతోషం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా యర్రంశెట్టి మల్లి మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఈ భాద్యత అప్పగించిన కాప్స రాక్స ఫౌండర్ శ్రీ పెద్దిరెడ్డి శివభాస్కర్ కు మరియు సహారం అందించిన జిల్లా కాప్స రాక్స అడ్మిన్స్ కు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. పల్నాడు జిల్లాలో కాపు సామాజిక వర్గాన్ని కప్స రాక్స తరుపున ముందుకు తీసుకెవెళ్తానని తెలిపారు. ఎయిర్ టెల్ మల్లిగా అందరికి సురపరిచితుడైన యర్రంశెట్టి మల్లికి జిల్లా స్థాయి పదవి రావడంతో అన్ని గ్రామాలలోని మిత్రులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తంచేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా యర్రంశెట్టి మల్లిఖార్జునరావును ఆయన మిత్రులు పల్నాడుజిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు జవ్వాజి వెంకట సుబ్బయ్య, ముస్లిం చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు షేక్ మాదల నాగూర్. ఏసుబాబు. శాలువాతో చిరు సత్కారం చేసారు.

# జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో తెనాలిలో వాహన తనిఖీలు

**తెనాలి, మేజర్ న్యూస్ :**

జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ నేతృత్వంలో తెనాలిలో గురువారం రాత్రి నాకా బందీ నిర్వహించారు. పట్టణంలోని ఉమేష్ చంద్ర విగ్రహం వద్ద, యడ్లలింగయ్య పెట్రోల్ బంక్ వద్ద, విఎస్సార్ కళాశాల మెయిన్ రోడ్డు వద్ద, చాకలి చెరువు సెంటర్, శివాజీ చౌక్, గాంధీ చౌక్, కబేళా వంతెన వద్ద, టిడ్కో గృహ కంప సముదాయం వద్ద నిర్వహించిన నాకా బందీలో పలు వాహనాలను పోలీసులు తనిఖీలు నిర్వహించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్లు వాహనాలు నడపడం, సరైన రికార్డులు లేకుండా ఉన్న వాహనాలను పెద్ద సంఖ్యలో పోలీసులు స్వాధీనపర్చుకున్నారు. వీటిలో రికార్డులను పరిశీలించి సరైన గుర్తింపు పత్రాలు ఉన్న వాహనాలను పంపివేశారు. పత్రాలు సరిగా లేని వాహనాలు, మైనర్లు నడుపుతున్న వాహనాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ వాహనాలు పెద్ద సంఖ్యలో స్వాధీనం చేసుకున్నారు. వాహనదారులందరూ తమతమ వాహనాలకు సంబంధించిన పత్రాలను తీసుకుని శుక్రవారం డీఎస్పీ కార్యాలయంలో సంప్రదించాలని డీఎస్పీ బి జనార్ధనరావు సూచించారు. మైనర్లు తమ తల్లితండ్రులను తీసుకుని తమ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు. ఈ తనిఖీల్లో 10 మంది సీఐలు, 20 మంది ఎస్సై లు, 100 మంది సిబ్బంది పాల్గొన్నారు.

## జంపాల వనజాక్షి ఐదవ వర్ధంతి సందర్భంగా అన్న క్యాంటీన్లో ఉచిత భోజనం



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంనకు చెందిన ప్రవాసాంధ్రులు పి ఫోర్ సభ్యులు జంపాల సుబ్బారావు తల్లి జంపాల వనజాక్షి ఐదవ వర్ధంతి సందర్భంగా గురువారం దుగ్గిరాల అన్న క్యాంటీన్లో ఉచిత భోజన ఏర్పాట్లును ఘనంగా ఈ కార్యక్రమంలో చింతమనేని ఉమామహేశ్వర రావు, శ్రీలక్ష్మి కరీముల్లా, నక్క చిరంజీవి, దోస్త్ సభ్యులు ఎర్ర మాసు మృత్యుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లి డిప్యూటీ ఎంపిడిఓ పదవీ విరమణ



**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** గత 32 సంవత్సరాలు గా పంచాయతీ రాజ్ శాఖ లో బాధ్యతలు నిర్వహించిన సత్తెనపల్లి డిప్యూటీ ఎంపిడిఓ అన్నపురెడ్డి శ్రీనివాస రెడ్డి గురువారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపిడిఓ బండి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పదవీ విరమణ అభినందన కార్యక్రమాన్ని సత్తెనపల్లి లోని మన్నెం రెసిడెన్సీ లో ఘనం గా నిర్వహించారు. రాజుపాలెం ఎంపిడిఓ గర్రే సత్యనారాయణ, ఉమ్మడి గుంటూరు జిల్లా లోని డిప్యూటీ ఎంపిడిఓ లు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న సహచర ఉన్నతాధికారులు, ఉద్యోగస్తులు, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస రెడ్డి కి శుభాకాంక్షలు అందచేశారు. ఆయన శేషజీవితం ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా సాగిపోవాలని ఆకాంక్షించారు. సన్మాన కార్యక్రమంలో భాగంగా శ్రీనివాసరెడ్డి దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో సత్తెనపల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు యలవర్తిపాటి షేక్ జైబున్నీ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది , ఇతర శాఖల సిబ్బంది, పాల్గొన్నారు.

## పుట్టపర్తి సాయిబాబా శత జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వ పండుగగా నిర్వహించటం సరికాదు

**– భారత హేతువాద సంఘం అధ్యక్షులు వెంకటసుబ్బయ్య**



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

పుట్టపర్తి సాయిబాబా శత జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం పండుగగా జరపడానికి వ్యతిరేకంగా భారత హేతువాద సంఘ అధ్యక్షులు నార్ని వెంకటసుబ్బయ్య తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. గురువారం మంగళగిరి ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ వేడుకల కోసం రాష్ట్ర ప్రభుత్వం 862 జీవో జారీ చేయడాన్ని నిరసిస్తూ జీవో కాపీలను చించివేశారు. మతం, దేవుడు వ్యక్తిగత విషయాలుగా ఉండాలని, ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన విమర్శించారు. ఈ జీవో రాష్ట్ర ప్రజలను అవమానపరిచే చర్య అని, సాయిబాబా చిన్న చిన్న మాయమాటల ద్వారా వేల కోట్లు సంపాదించారని, అలాంటి వ్యక్తులను ప్రభుత్వం జైల్లో వేయాలని, శత జయంతి వేడుకలు జరపడం దారుణమని అన్నారు. ఈ చర్య రాష్ట్ర ప్రజలకు ఏ సందేశం ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోందో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. 2001లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మభూమి కార్యక్రమంలో మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రచారం చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఈ జీవోను వెంటనే రద్దు చేయాలని కోరారు. అలాగే, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రసాద్, కల్తీ సరుకులు అమ్మే రాందేవ్ బాబాకు ప్రభుత్వ భూములు కట్టబెట్టడాన్ని నిలిపివేయాలని, సుప్రీం కోర్టు ఆయనపై పలుమార్లు చివాట్లు పెట్టిందని విమర్శించారు.

## పెన్షనర్స్ కార్యాలయానికి లక్ష బహుకరణ



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పట్టణంలోని పెన్షనర్స్ కార్యాలయంలో జక్కుల లక్ష్మీనారాయణ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇటీవల మరణించిన శరభయ్య హై స్కూల్ తెలుగు పండితులు కొల్లిపర రాధాకృష్ణమూర్తి చిత్రపటాన్ని వారి శ్రీమతి జానకి కార్యాలయములో ఆవిష్కరించడానికి వచ్చి వారి జ్ఞాపకార్థం ఒక లక్ష రూపాయలు కార్యాలయానికి బహుకరించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ ప్రసాద్, పోతు లూరయ్య, పులి సాంబయ్య, జెట్టి రమేష్, జ్ఞానానందం, అంకాల ప్రభుదాస్, బొడ్డు రామా రావు, జెట్టి సైదులు, మోహిద్దీన్, జగన్నాథ నాయుడు, రామకోటయ్య, నాసరయ్య, నాగ వర్ధన్, సుబ్బారావు, బి డి ఆర్ నాగవర్ధన్, మల్లేశ్వరరావు, జిల్లా సెక్రటరీ ఆదెయ్య, జిల్లా ట్రెజరర్ ఎం ఎస్ ఆర్ కె ప్రసాద్ తదితరులు హాజరై జానకి ని అభినందించారు. సంఘా నికి వారు చేస్తున్న సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.

## దేవస్థానము కార్యదర్శి మద్దినేని నాగేశ్వరరావుపై దాడి

**– కేసు నమోదు చేసిన పాత గుంటూరు పోలీసులు**

**గుంటూరు ఈస్ట్ క్రైమ్,మేజర్ న్యూస్ :** వస్త్ర నగర్ లోని శ్రీ పద్మావతి గోదాదేవి సమేత కామ్య సిద్ధి వేంకటాచల స్వామి వారి దేవస్థానము కార్యదర్శి మద్దినేని నాగేశ్వరరావు పై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసిన పాత గుంటూరు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం పాత గుంటూరు వస్త్ర నగర్ సొసైటీలో వజ్రాల కోటిరెడ్డి, ఎం సాలా రెడ్డి అనువార్లు గుడి వెనుక ఇల్లు కట్టుకొని నివాసం ఉంటున్నారు. గత మూడు రోజుల నుండి గుడి ప్రెసిడెంట్ మరియు సెక్రెటరీ ఎంవీ శేషగిరిరావుకి ఫోన్లు చేసి రోడ్లు పాడైపోయినవి, నాలుగుసంవత్సరాల క్రిందట చందా కట్టివున్నాము కనుక రోడ్లు మరియు కాలువలు పాడైనవి వాటిని వేయించండని మానసికంగా పలుమార్లు దుర్భాషలాడుతూ ఉన్నారు. మీరు గుడి అభివృద్ధి నిమిత్తం చందా ఇచ్చి రోడ్లు మమ్మల్ని వేయమంటే ఎలా, మున్సిపాలిటీ అధికారులకు తెలియచేయండని కోటిరెడ్డి, సాలా రెడ్డికి చెప్పారు. రోడ్డు, కాలువల విషయమై మాట్లాడటానికి గుడిలోకి మంగళవారం వచ్చి, మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో, ఫిర్యాది, గుడి సెక్రటరీ ఎం.బి శేషగిరిరావు, గుడి ప్రసిడెంట్ గారు బూసిరెడ్డి మల్లేశ్వర రెడ్డి, గుడి గుమస్తా తవ్వ హేమంత్ శ్రీనివాసరావులు గుడిలో పూజ చేయించుకొని బయటకు వస్తుండగా ఇంతలో వజ్రాల కోటిరెడ్డి, ఎం సాలా రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి మరికొంతమంది వారి అనుచరులు ప్రెసిడెంట్, సెక్రెటరీలతో పాటు ఫిర్యాదిని అసభ్యకరమైన పదజాలంతో దుర్భాషలాడి భయభ్రాంతులకు గురిచేసి వారిపై దాడి చేసినట్టు కమిటీ సభ్యులు ఫిర్యాదు చేశారు. పాత గుంటూరు ఎస్.ఐ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## క్లాప్ ఆటో డ్రైవర్లను పనిలోకి తీసుకోవాలని ధర్నా



**మంగళగిరి, మేజర్ న్యూస్ :**

విధుల నుంచి తప్పించిన క్లాప్ ఆటో డ్రైవర్లను తిరిగి పనిలోకి తీసుకోవాలని, ఎం బుక్ కార్మికుల వేతనాల్లో కాంట్రాక్టర్ దోపిడీని నిరసిస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కార్పొరేషన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం కార్పొరేషన్ కార్యాలయం గేటు ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, వివి జవహర్లాల్, ఎం బాలాజీలు మాట్లాడుతూ గతకొన్ని సంవత్సరాలుగా కార్పొరేషన్ పరిధిలో క్లాప్ ఆటో డ్రైవర్లు పనిచేస్తున్నారని అన్నారు. ఈనెల 29వ తేదీ నుండి పని నుండి ఆపారని అన్నారు. తిరిగి పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జీతాలలో నుంచి పిఎఫ్, ఈఎస్ఐ పేరుతో కటింగ్ చేసి జమ చేయడ లేదని అన్నారు. ఎం బుక్ పారిశుద్ధ్య కార్మికులకు కాంట్రాక్టర్ నెలకు రూ. 15వేలు ఇవ్వాల్సి ఉండగా రూ. 10వేలు మాత్రమే ఇస్తున్నారని అన్నారు. పండుగ, ఆదివారం రోజుల్లో సెలవులు కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. వీరికి కూడా పిఎఫ్, ఈఎస్ఐ చెల్లించాలని డిమాండ్ చేశారు. వేతనం బ్యాంక్ అకౌంట్లో వేయాలని కోరారు. అనంతరం కార్పొరేషన్ అధికారికి వినతిపత్రం అందజేశారు. కాగా క్లాప్ ఆటో డ్రైవర్లు ధర్నాకు దిగడంతో పనిలోకి తీసుకుంటామని కాంట్రాక్టర్ హామీ ఇవ్వడంతో ఆందోళనలు విరమించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, వై కమలాకర్, క్లాప్ ఆటో డ్రైవర్ల అసోసియేషన్ నాయకులు రవి, శివ, ఎం బుక్ కార్మికులు కే వెంకటరమణ, ఏం అంకమ్మ, కే పుణ్యవతి, రజిని, దివ్య, రమాదేవి పాల్గొన్నారు.

## అంతర్ జిల్లా నేరస్తులు అరెస్ట్

**– వారి వద్ద నుండి నగదు రూ. 25 లక్షలు,సొత్తు స్వాధీనం**
**– వివరాలు వెల్లడించిన వెస్ట్ డీస్పీ కె. అరవింద్**




**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్:** వివిధ జిల్లాలలో పలు కేసుల్లో నిందితులైన అంతర్ జిల్లా నేరస్తులను అరెస్టు చేసినట్లు వెస్ట్ డీఎస్పీ కె. అరవింద్ తెలిపారు. గురువారం పట్టాపురం పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి డీఎస్పీ మాట్లాడుతూ దుర్వ్యసనాలకు అలవాటు పడి అనేక జిల్లాలలో బైకులు, కార్లు, పిల్లలకు కణాలు వేయడం వంటి దొంగతనాలకు పాల్పడుతున్నారన్నారు. పల్నాడు జిల్లా, ముప్పాళ్ళ మండలం, మాదాల గ్రామానికి చెందిన తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, తమ్మిశెట్టి మణికంఠలు గుంటూరు నల్లచెరువులో నివాసం, తెలంగాణ నల్లగొండ జిల్లా, పెద అడిచర్లపల్లి మండలం, రంగారెడ్డి గూడెం గ్రామానికి చెందిన ఊడిద జనార్ధన్‌లు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లకు రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ స్టేషన్లో 24 కేసులు ఉన్నాయని, ఊరడి జనార్దన్ కు రాష్ట్ర వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లో 10 కేసులు ఉన్నాయని, తమ్మిశెట్టి మణికంఠ కొత్తగా ఈ ఇరువురితో జతకట్టినట్లు తెలిపారు. తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు( వెంకీ),ఊరడి జనార్దన్ ( జానీ )వీరితోపాటు ఉప్పాల సురేష్ అను నేరస్తులు రీసెంట్గా గత నెల 23న అనకాపల్లి సబ్ జైల్ నుండి రైల్ పై విడుదల అయ్యి తెల్లారి 24న రాత్రి పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో కృష్ణ నగర్, బాలాజీ ప్రొడక్షన్స్ ఆఫీసులో ఈ నలుగురు దొంగతనానికి పాల్పడినట్లు రూ. లక్ష నగదు, 104 అమెరికన్ డాలర్స్ దొంగిలించినట్లు తెలిపారు. ఈనెల 12న గుంటూరు టౌన్ నగరాలు ఏరియాలో ఒక్క ట్రావెల్ వద్ద కారు,18న, బాపట్ల జిల్లా ఈపూరు పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో టీవీ రోల్డ్ గోల్డ్ గాజులు దొంగిలించి పారిపోయినట్లు తెలిపారు. ఈనెల 30న సాయంత్రం పట్టాభిపురం పోలీస్ స్టేషన్ సీఐ వెంకటేశ్వర్లు తన సిబ్బంది సహాయంతో వై జంక్షన్ వద్ద పట్టుకొని వారి వద్ద ఉన్న నగదు రూ. 25 లక్షలు, సొత్తును స్వాధీనం చేసుకొని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో ఎస్ఐ సుబ్బారావు, ఏఎస్ఐలు ఎమ్. ఆంథోని,పి. వీరాంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు, మాణిక్యరావులు సహకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభను కనబరిచిన సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎస్ సతీష్‌కుమార్ అభినందించారు.

## రాష్ట్రంలో తప్పిపోయిన బాలికలను గుర్తించేందుకే ఆపరేషన్ ట్రేస్ కార్యక్రమం

**– డీజీపీ హరీష్ కుమార్ గుప్తా**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో తప్పిపోయిన బాలికలను గుర్తించి వారిని వారి కుటుంబ సభ్యులకు అప్పగించేందుకే ఆపరేషన్ ట్రేస్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా గురువారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ... ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో స్పెషల్ డ్రైవ్ రూపంలో ఆపరేషన్ ట్రేస్ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. బాలికల అపహరణలు, తప్పిపోవడాలను పూర్తిగా అదుపులోకి తెచ్చేందుకు ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఆగష్టు 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ ను చేపడుతున్నామన్నారు. రాష్ట్రంలోని పోలీస్ యంత్రాంగం పూర్తి సమన్వయంతో ఆపరేషన్ ట్రేస్ కార్యక్రమంలో పాల్గొంటుందన్నారు. కుటుంబాల నుండి దూరమైన బాలికలను గుర్తించి, వారికి అవసరమైన సహాయం అందించి, తిరిగి వారిని వారి వారి కుటుంబాల వద్దకు చేర్చడమే ఆపరేషన్ ట్రేస్ లక్ష్యం" అని డీజీపీ తెలిపారు. తప్పిపోయిన బాలికల కేసులకు సంబంధించి ఉపయోగిస్తున్న మిషన్ వాత్సల్య పోర్టల్, ఫేషియల్ రికగ్నిజేషన్, ట్రాన్స్ పోర్ట్ హబ్స్, షెల్టర్స్, బోర్డర్ చెక్ పోస్టులతో పాటు ఎన్.జీ.ఓ ద్వారా తప్పిపోయిన బాలికలను గుర్తించడంతో పాటు సమస్యాత్మక ప్రదేశాలలో మహిళా పోలీసులతో నిఘా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కాపాడిన బాలికలను వారి కుటుంబాలతో కలిపి వారికి తాత్కాలిక నివాసం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. త్వరితగతిన వారికి మెడికల్ కేర్, ఆహారం, వసతి, దుస్తులతో పాటు అవసరమైన న్యాయ సలహాలను ఏర్పాటు చేసి వయస్సు నిర్ధారణ పరీక్షలు, గుర్తింపుకు సంబంధించిన పత్రాలను రూపొందించడంతో పాటు వారిపై ఆకృత్యాలు జరిగితే కేసు నమోదు చేయించడం జరుగుతుందన్నారు. ఎన్.జీ.ఓ ల ద్వారా కౌన్సిలర్స్ ని నియమించి బాధిత బాలికలకు మానసిక సంబంధమైన సమస్యలకు కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇక వారికి చదువు, స్కిల్ ట్రైనింగ్, కెరీర్ గైడెన్స్ తో పాటు ప్రభుత్వ వెల్ఫేర్ స్కీంలు కల్పించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా యూనిట్లలో ఈ కార్యక్రమాన్ని మొట్టమొదటి ప్రాధాన్యతగా ఆపరేషన్ ట్రేస్ ను పోలీసు స్టేషన్ల ద్వారా నిర్వహించాలని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏడీజీపీ ఎన్. మధుసూదన రెడ్డి, ఇంచార్జ్ ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ బి. రాజకుమారి, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ ఎస్పీ ఎన్. శ్రీదేవిరావు తదితరులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా క్రీడాభివృద్ధికి బాటలు




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా జూడో అసోసియేషన్ ఏర్పాటుతో క్రీడాభివృద్ధికి బాటలు వేశారని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. గురువారం స్థానిక వినుకొండ రోడ్లోని జూపల్లి స్ప్రెసెస్ రెసిడెన్షియల్‌లో పల్నాడు జిల్లా జోడో అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉద్యోగ అవకాశాల్లో క్రీడాకారులకు 3 శాతం రిజర్వేషన్లు కల్పించారని అన్నారు. అంతేకాకుండా ఎటువంటి ఇంటర్వ్యూ, వ్రాత పరీక్ష లేకుండా క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల కల్పనలో అవకాశం కల్పించారని అన్నారు. జూడో క్రీడ ఒలింపిక్స్ క్రీడలకు నామినేట్ అయిన క్రీడని అన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం పల్నాడు జిల్లా క్రీడా శాఖతో అనుసంధానమై విద్యార్థులను క్రీడల పట్ల ఆసక్తి పెంచే విధంగా కృషి చేయాలని అన్నారు. పల్నాడు,గుంటూరు జిల్లాల ఉమ్మడి క్రీడాధికారి నరసింహారెడ్డి మాట్లాడుతూ కుల మతాలకతీతంగా ప్రోత్సహించే ఏకైక శాఖ క్రీడా శాఖ అని అన్నారు. నూతనంగా ఎన్నికైన పలనాడు జిల్లా జూడో అసోసియేషన్ కార్యవర్గం క్రీడలను ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జూడో రాష్ట్ర అధ్యక్షులు గణేష్ సుబ్బారావు, సీఈఓ నామిశెట్టి వెంకట్ లు మాట్లాడుతూ జూడో క్రీడ భారతదేశంలో 20వ శతాబ్దం మధ్య భాగంలో, ముఖ్యంగా 1950లలో ప్రవేశించిందని. ఈ క్రీడ జపాన్‌లో జిగోరో కానో చే 1882లో స్థాపించబడిన ఆధునిక మార్షల్ ఆర్ట్, భారతదేశంలో మొదటగా కొన్ని పట్టణ ప్రాంతాల్లో, ముఖ్యంగా సైనిక మరియు పోలీసు శిక్షణ కేంద్రాల ద్వారా పరిచయం చేయబడిందని అన్నారు. 1960లలో, జూడో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జే ఎఫ్ ఐ ఏర్పాటుతో ఈ క్రీడ వ్యవస్థీకృత రూపం సంతరించుకుంది. జే ఎఫ్ ఐ1965లో అధికారికంగా స్థాపించబడి, జూడోను దేశవ్యాప్తంగా ప్రోత్సహించడానికి కృషి చేసింది. జూడో భారతదేశంలో విస్తరణకు జే ఎఫ్ ఐ కీలక పాత్ర పోషించింది. 1970ల నాటికి, జూడో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లోని క్రీడా సంఘాల ద్వారా పాఠశాలలు, కళాశాలలు మరియు క్రీడా క్లబ్‌లలో వ్యాప్తి చెందింది. దేశంలోని ప్రధాన నగరాలైన ఢిల్లీ, ముంబై, చెన్నై, మరియు కోల్‌కతాలలో జూడో శిక్షణ కేంద్రాలు స్థాపించబడ్డాయి. 1988లో జూడో అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ ఐఓసీ ద్వారా ఒలింపిక్ క్రీడగా గుర్తింపు పొందడంతో, భారతదేశంలో దాని ప్రజాదరణ మరింత పెరిగింది. జాతీయ, రాష్ట్ర స్థాయి టోర్నమెంట్లు, జూడో శిక్షణా కార్యక్రమాలు, మరియు అంతర్జాతీయ పోటీలలో భారత క్రీడాకారుల పాల్గొనడం ద్వారా ఈ క్రీడ విస్తరించింది. ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా వంటి ప్రాంతాల్లో కూడా స్థానిక అసోసియేషన్లు ఏర్పాటై, జూడోను గ్రామీణ స్థాయిలో ప్రోత్సహించడం ప్రారంభమైంది. కులం, మతం, లింగ భేదాలకు అతీతంగా క్రీడ ద్వారా సామాజిక సామరస్యాన్ని పెంపొందించడం. జే ఎఫ్ ఐఆధ్వర్యంలో రాష్ట్ర మరియు జిల్లా అసోసియేషన్లు క్రీడా నియమాలను రూపొందించడం, క్రీడాకారులను ఎంపిక చేయడం, మరియు క్రీడా కార్యక్రమాలను సమన్వయం చేయడం వంటి లక్ష్యాలను పెట్టుకుంద న్నారు. నూతన కార్యవర్గం ఎన్నిక పల్నాడు జిల్లా బ్యూరో అసోసియేషన్ అధ్యక్షులుగా పసుపులేటి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు కొప్పుల పార్వతి, జనరల్ సెక్రెటరీ కొప్పుల నరసింహారావు, జాయింట్ సెక్రటరీ బి బాలమురళీకృష్ణ మరియు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిని వాగ్దేవి విద్యాసంస్థల అధినేత రాయల శ్రీనివాసరావు సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కపిలవాయి విజయ్ కుమార్, సంజీవరావు, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జె.కె.ఆర్ ఆధ్వర్యంలో 32వ రోజుకు చేరిన రిలే నిరసన దీక్ష




**గుంటూరు సిటీ మెజర్ న్యూస్ :** తాడికొండ నియోజకవర్గం పరిధిలోగల నిడుముక్కల గ్రామంలో జెకెఆర్ ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా గత 32రోజుల నుంచి ఎండనక వానక లెక్క చేయకుండా రిలే నిరసన దీక్ష కార్యక్రమం జరుగుతుంది. ఈ సందర్భంగా జెకెఆర్ మాట్లాడుతూ భూ సమీకరణ పేరిట అమరావతి రాజధాని రైతులను నమ్మించి, మభ్యపెట్టి లేనిపోని ఆశలు కల్పించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు 40 సంవత్సరాల నుంచి ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఏనాడూ కూడా ఆయన ప్రజలకు మంచి చేసింది లేదని అప్పనంగా రైతుల భూములు ఆక్రమించి ఆన్లైన్లో రియల్ ఎస్టేట్ పేరిట వ్యాపారం చేయడం సమంజసం కాదని ఆంధ్ర రాష్ట్రసమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు నిడుముక్కల గ్రామంలో పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో అన్నారు. ల్యాండ్ పూలింగ్ పేరిట వారు ఇచ్చే ఎకరం భూమిలోనే పావు ఎకరం (25 సెంట్లు) భూమి అభివృద్ధి చేసి రిటర్న్ ఇస్తానని పదేళ్ల క్రితం తీసుకున్న భూములు నేటికీ అభివృద్ధి చేయకపోవడం ఆయన మోసపూరిత విధానాలకు నిదర్శనం జంజన%శీ% కోటేశ్వరరావు అన్నారు. భూ సమీకరణ కోసం రైతుల అందజేసిన భూమిలో రైతులకు కేటాయించిన 25 సెంట్లు మినహాయించి మిగిలిన 75 సెంట్లు భూమిని ప్రభుత్వం పేరిట చేజిక్కించుకొని అభివృద్ధి పేరిట పలు వ్యాపార సంస్థలకు కట్టబెట్టిన నేటికీ ెఅనుకున్న లక్ష్యాలు నెరవేర్చలేదని ఇప్పటికైనా సీఎం చంద్రబాబు నాయుడు మోసపూరిత వాగ్దానాలు కట్టబెట్టి మొదటి విడతలో ల్యాండ్ పోలింగ్ పేరిట తీసుకున్న భూములను వెనక్కి తీసుకొని మీడియా సమావేశం ద్వారా ఏర్పాటు చేసి ఎవరెవరికి కట్టబెట్టారు లెక్క తేల్చాలి అని తెలపాలని ఆయన అన్నారు. రెండవ ల్యాండ్ పూలింగ్ లో రైతుల వద్ద నుండి భూములు తీసుకోవాలనే ఆలోచనలను విరమించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి విజ్ఞప్తి చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పులింగ్ పేరిట రైతుల భూములు కోల్పోవడానికి సిద్ధంగా లేరని ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు స్పష్టం చేశారు. గతంలో కూడా వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ఐదు సంవత్సరాలు రాష్ట్ర ప్రజలకు ఆయన చేసింది ఏమీ లేదని అన్నారు అధికారంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానులు పేర్లు చెప్పి ప్రజలను మోసం చేశారని తెలిపారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రజల గురించి రైతుల గురించి ఆలోచించే ఏ పార్టీ కూడా లేదని తెలిపారు. ఇప్పటికైనా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తన తప్పును తెలుసుకొని సరిదిద్దుకుంటే మంచిదని తెలిపారు. ప్రభుత్వం తలపెట్టిన ల్యాండ్ పూలింగ్ విధానాలను వ్యతిరేకంగా తాడికొండ మండలంలోని నిడుముక్కల గ్రామంలో ప్రారంభించిన రిలే నిరసన దీక్షలు గ 32 వ రోజుకు చేరుకున్నట్లుగా ఆయన తెలిపారు. రాజధాని రైతులు రిలే నిరసన దీక్షకు మద్దతు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. రాజధానికి అమరావతి అని పేరు పెట్టినందుకు ఆ అమరావతిలో ఉన్న పరమశివుడు మూడో కన్ను తెరిచి చూడగా వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు మూడు రాజధానులు అని మభ్యపెట్టినందుకు ఆ పరమశివుడి క్రోధానికి గురై 11 నెంబర్ల వద్ద ఆగిపోయారు అని తెలియజేశారు. అదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ల్యాండ్ పుల్లింగ్ పేరుతో రైతులను మోసం చేస్తే ఆ పరమశివుడి ఆగ్రహానికి గురికావడం తథ్యం అని జోష్యం చెప్పారు.

# వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కమిషనర్‌కు వినతి



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని ఆత్మకూరు దళిత కాలనీ రోడ్డులో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ షేక్ అలీంబాషా కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు మాట్లాడుతూ లూథరన్ చర్చి వద్ద నుండి పాలడుగు కోటేశ్వరరావు ఇంటి వరకు వీధి స్తంభాలు వీధిలైట్లను ఏర్పాటు చేయాలని కమిషనర్ ను కోరినట్లు తెలిపారు. వీధి దీపాలు లేకపోవడం వలన రాత్రి సమయాల్లో రహదారంతా చీకటిగా మారి వాహనదారులు ప్రమాదాలకు గురై గాయాలు పాలవడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా కొందరు ఆకతాయిలు మద్యం సేవించి అర్ధరాత్రి సమయంలో సంచరించుట జరుగుతుందని తెలిపారు. ఎస్సీ కాలనీ ప్రజలు పగలంతా కుటుంబ పోషణ కొరకు పని చేసుకుని రావడం జరుగుతుందని, రాత్రి సమయంలో విశ్రాంతి తీసుకొనవలసి ఉండగా అర్ధరాత్రి సమయంలో కొందరు మద్యం సేవించి వాహనాలతో రాకపోకలు సాగిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. రాత్రి సమయాల్లో ప్రార్థనకు వెళ్లి చర్చి నుండి ఇంటికి వచ్చు సమయంలో చీకటిలో రావాలంటే చాలాఇబ్బందికరంగా ఉందని తక్షణమే కరెంటు స్తంభాలు వీధిలైట్లు ఏర్పాటు చేసి ఎస్సీ కాలనీ ప్రజల సమస్య పరిష్కారం చేయాలని కమిషనర్ షేక్ అలీమ్ భాష కు విజ్ఞప్తి చేయడం జరిగింది. వెంటనే కమిషనర్ స్పందిస్తూ సమస్యను త్వరలోనే పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పంతగాని దాసు సిపిఐ గ్రామ కార్యదర్శి జాలాది విజేందర్ రావు గుర్రంకొండ సత్యానందం పాలడుగు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గంగిరెడ్డిపాలెం రామన్న గుంటలో ముసలి కలకలం



**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం మండలం గంగిరెడ్డి పాలెం గ్రామంలోని గంగి రెడ్డిపాలెం నుండి గాంధీనగరం వెళ్లే రహదారి లో గల రామన్న గుంటలో గురువారం ముస లి కనిపించింది దీంతో ప్రజలు భయాందో ళనలకు గురయ్యారు నిత్యం వందలాది మం ది రైతులు ఇదే రహదారిలో వెళ్తూ ఉంటారని తమ వాహనాలను , పొలం సామాగ్రిని ఈ కుంటలోనే శుభ్రం చేస్తూ ఉంటారు అయితే గురువారం రామన్న గుంట ఒడ్డున కనిపిం చడంతో దానిని చూసిన ప్రజలు భయభ్రాం తులకు గురయ్యారు వెంటనే గ్రామ టిడిపి నాయకులు యారాసి నరేంద్ర ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందజేశారు. గతంలో కూడా ఈ రామన్న గుంటలో ముసళ్ళ సంచారం ఉంది.

# భోజనంలో బల్లి ఉపాధ్యాయులకు అస్వస్థత



**తెనాలి, మేజర్ న్యూస్ :** కలుషిత ఆహారం తిని 50 మంది ఉపాధ్యాయులు అస్వస్థతకు గురైన సంఘటన చోటుచేసుకుంది. వీరిలో 10 మంది పరిస్థితి కొద్దిగా ఆందోళనకరంగా ఉండడంతో వారిని మెరుగైన చికిత్స నిమిత్తం పట్టణంలోని ఓ ప్రయివేటు వైద్యశాలకు తరలించారు. సంఘటన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. స్థానిక జే ఎం జే కళాశాలలో శిక్షణ నిమిత్తం వచ్చిన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ఉపాధ్యాయులు ఆహారం తిని అస్వస్థతకు గురయ్యారు. భోజనంలో బల్లి పడ్డ ఆహారం తినడంతో వీరందరూ తీవ్ర అస్వస్థతకు గురైనట్లు సమాచారం. ఈ శిక్షణలో భాగంగా సుమారు 200 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వీరందరికీ సర్వశిక్ష అభియాన్ అధికారులు అదే కళాశాల ఆవరణ లో వసతి ఏర్పాట్లు చేశారు. సోమవారం నుండి జరుగుతున్న శిక్షణా తరగతులలో పాల్గొం టున్న ఉపాధ్యాయులకు ప్రతి రోజు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం అందిస్తున్నారు. బుధవారం రాత్రి ఆహారం తిన్న తరువాత కొందరు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వీరిలో గర్భిణిలు, బాలింతలు ఉన్నారు. అస్వస్థతకు గురైన వారిలో కొద్ది మంది కోలుకోగా మరో నలుగురు వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. వీరికి మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తున్నామని సర్వశిక్ష అభియాన్ అధికారులు తెలిపారు. గురువారం జిల్లా విద్యా శాఖాధికారిని సివి రేణుకా అస్వస్థతకు గురైన అధికారులను పరామర్శిం చారు. వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు.

# సమస్యలపై ఐక్యంగా పోరాడాలి



**మంగళగిరి, మేజర్ న్యూస్ :**
ఎయిమ్స్‌లో కాంట్రాక్టర్ చేస్తున్న వేతనం దోపిడీపై ఎయిమ్స్ వర్కర్స్ సంఘటితంగా ఉండి ఉద్యమించాలని ఎయిమ్స్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు ఎస్ ఎస్ చెంగయ్య అన్నారు. గురువారం సాయంత్రం మంగళగిరి సీఐటీయూ కార్యాలయం లో ఎయిమ్స్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధం కమిటీ సమావేశం కే బుజ్జి బాబు అధ్యక్షతన జరిగింది. చెంగయ్య మాట్లాడుతూ ఎయిమ్స్ లో పనిచేస్తున్న గార్డెన్ వర్కర్లను కాంట్రాక్టర్ వేతన దోపిడీ తీవ్రంగా చేస్తున్నారని విమర్శిం చారు. రూ. 16 వేల రూపాయలకు సంతకం చేయించుకొని రూ. 10వేలు మాత్రమే ఇస్తున్నారని అన్నారు. పిఎఫ్ కట్ చేసి జమ చేయడం లేదని అన్నారు. అదేవిధంగా గతంలో తొలగించిన కార్మికులను పదిమందిని పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. యూనియన్ కార్యదర్శి ఎం బాలాజీ మాట్లాడుతూ ఎయిమ్స్ లో పనిచేస్తున్న వివిధ రకాల కార్మికులు దోపిడీ గురవుతున్నారని విమర్శించారు. దోపిడీ చేస్తున్న కాంట్రాక్టర్లపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో కోశాధికారి గాలి శ్రీనివాస రావు, కే రాజమోహన్, సాగర్, గార్డెన్ వర్కర్లు ప్రసన్నకుమారి, యేసు రత్నం, ఎస్తేర్ రాణి తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీలో చేరిన రిటైర్డ్ ఏఎస్ఐ ఏడుకొండలు

## పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు, మేజర్ న్యూస్:** రాష్ట్రానికి తెలుగుదేశం పార్టీతోనే ఉజ్వల భవిష్యత్తు అని, సీఎం చంద్రబాబు నాయుడు విజనరీ నచ్చడంతో పార్టీలో చేరుతున్నానని రిటైర్డ్ ఏఎస్ఐ గుడిపల్లి ఏడుకొండలు తెలిపారు. స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో గుడిపల్లి ఏడుకొండలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ తెలుగుదేశం కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గుడిపల్లి ఏడుకొండలు మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటివరకు కనీవినీ ఎరుగని అభివృద్ధి చూస్తున్నామని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యే నసీర్ చేస్తున్న అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలు ఎంతో బాగున్నాయని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే నసీర్ విధానాలు నచ్చటంతోనే పార్టీలో చేరుతున్నానని ఈ సందర్భంగా వెల్లడించారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని సర్వనాశనం చేశారని, కేవలం ఏడాదిలోనే పాల ప్రజలకు చేరువ చేస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో అధికారులతో పాటు ప్రజలు కూడా పార్టీ విధానాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరుతుండటం సంతోషకరమని పేర్కొన్నారు.

## పెదకాకాని శివాలయంలోఆగస్టు 15 న ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతములు

- **శుక్రవారం రోజులలో ప్రత్యేక అలంకారములలో**
- **దర్శన మీయనున్న భ్రమరాంబ దేవి**
- **భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలంటున్న అధికారులు**

**పెదకాకాని,మేజర్ న్యూస్:** శ్రావణ మాసం సందర్భంగా పెదకాకాని శివాలయంలో భ్రమరాంబిక అమ్మవారు శుక్రవారం రోజులలో ప్రత్యేక అలంకారం లలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు ఆగస్టు1వ తేదీ నాడు పసుపుకొమ్ముల అలంకారము, 8 వ తేది నాడు చీరల అలంకారము, 15 వ తేది న గాజుల అలంకారము, 22 వ తేది న నెమలి పించములతో అమ్మవారికి అలంకారములు జరుగుతాయని ఆగస్టు 15 వ తారీకు ఉదయం 8:00 గం ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతములు నిర్వహించటం జరుగుతుందని ముత్తైదువు లందరూ ఈ శ్రావణ వరలక్ష్మి వ్రత పూజాలలో పాల్గొనాలని పూజా ద్రవ్యములు భక్తులు ఎవరివి వారు తెచ్చు కోవాలని, దేవస్థానం తరుపున అష్టలక్ష్మి ప్రతిమ, జాకెట్టు, పసుపు కుంకమలు అంద జేయటం జరుగుతుందని తెలిపినారు. చీరల అలంకరణ నిమిత్తం ఇచ్చిన చీరలు తిరిగి తీసుకునేందుకు 1116 రూపాయలు దేవస్థానమనకు చెల్లిం చాలని,గాజులు అలంకరణ కొరకు గాజులు అంద జేయువారు 13 వ తేది ఉదయం 10:00 గం లోపు కార్యాలయం లో అందజేయాలని పై కార్యక్రమముల అన్నింటిలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్ధ ప్రసాధములు స్వీకరించి అమ్మవారి కరుణ పొందాలని కోరారు ఇతర వివరములకు వీలైనంత త్వరలో 8501078888...., 9182371954 ఫోన్ నెంబర్ లను సప్రదించాలని తెలిపినారు.

# చిన్నసాయమే పెద్ద మార్పునకు నాంది

- **బంగారు కుటుంబాలకు అండగా నిలుద్దాం**
- **వైద్యపరంగా సాయమందించండి**
- **పీ-4 దేశానికే రోల్ మోడల్**
- **వైద్యులతో సమావేశమైన తూర్పు ఎమ్మెల్యే నసీర్**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** బంగారు కుటుంబాలకు అందించే చిన్న సాయమైనా అది వారి జీవన పురోభివృద్ధికి బాసటగా నిలుస్తుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గురువారం పీ-4 కార్యక్రమానికి సంబంధించి మార్గదర్శకులను గుర్తించేందుకుగాను మునిసిపల్ అడిషనల్ కమిషనర్ ఓబులేశుతో కలిసి నగరంలోని వివిధ కార్పొరేట్ హాస్పిటల్స్ వైద్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 25 వేల బంగారు కుటుంబాలను గుర్తించామని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల జీవన ప్రమాణాలు పెంచడమే పీ-4 లక్ష్యమని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో దేశానికే రోల్ మోడల్ గా నిలువబోతోందని పేర్కొన్నారు. ఇలాంటి మహత్తర విజనరీ కార్యక్రమంలో తమ వంతు సాయమందించే అవకాశం రావడం అదృష్టమన్నారు. నిరుపేద కుటుంబాలకు కేవలం ఆర్థికంగానే సాయం అందించాల్సిన అవసరం లేదని, వైద్య పరంగా చేయూతనివ్వడం కూడా పీ-4లో భాగమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు వైద్యుల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడం ద్వారా ఆర్థిక అంతరాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు.

# జగన్ పర్యటనను వెలేసిన సింహపురి వాసులు

- **ఏపీ టీఎస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ**
- **స్త్రీలను అవమానించిన వైసీపీ నాయకులకు బుద్ధి చెప్పాలి**
- **మహిళల కన్నీటిలో వైసీపీ కొట్టుకుపోవడం**

**మన్నవ మోహనకృష్ణ**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** పరామర్శల్లో “కొత్త”... కాదు కాదు “చెత్త” ఒరవడికి తెర తీసిన జగన్... మహిళలని, అదీ చెల్లి వరుస ఉన్న మహిళని పచ్చి బూతులు తిట్టిన వాడిని పరామర్శించటానికి నెల్లూరు వెళ్లిన జగన్... తన పర్యటనల ద్వారా సంఘ విద్రోహశక్తుల్ని మాత్రమే ప్రోత్సహిస్తాను అనే విషయాన్ని చెప్పకనే చెప్పినట్లయిందని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. హంతకుల్ని, గంజాయి బ్యాచ్, బెట్టింగ్ బ్యాచ్, రౌడీ షీటర్లను పరామర్శించిన ప్రతిసారి పెద్దఎత్తున జనసమీకరణ చేసి అలజడి సృష్టించే ప్రయత్నం చేయడం వైసీపీకి పరిపాటుగా మారిందన్నారు. గురువారం నెల్లూరు పర్యటనలో పోలీసుల ఆంక్షలను బేఖాతర్ చేస్తూ బలప్రదర్శన చేయడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఐదేళ్ల పాలనలో మనుషుల బలహీనతను, అధికారాన్ని అడ్డంగా దుర్వినియోగం చేసి, కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలు, జేబులు గుల్ల చేసిన జగన్... రూ.3,500 కోట్లు దోచుకున్నారని, రాష్ట్రంలో ఇంకా మిగిలిపోయిన వనరులను దోచుకోవడానికే జగన్ ఆరాట పడుతున్నారని అన్నారు. ఈ మేరకు గురువారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మన్నవ మోహన్ కృష్ణ మీడియాతో మాట్లాడుతూ... అధికారం కోల్పోవడంతో రపా రపా నరికేస్తామంటూ సమాజంలో అరాచకాలు సృష్టించేందుకు కుట్రలు చేస్తున్నారని, గంజాయి ముఠా, రౌడీషీటర్లకు నేనున్నానంటూ జగన్ అభయమిస్తూ తప్పుడు సంకేతాలు పంపుతున్నారని అన్నారు. తాజాగా నెల్లూరు పర్యటనలో అరవు తెచ్చుకున్న బ్యాచ్ తో బలప్రదర్శన పేరుతో రెచ్చిపోయిన జగన్ అండ్ కో కు సింహపురి వాసులు షాక్ ఇచ్చారని అన్నారు. నెల్లూరులో ఎవరిని అడిగినా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మంచితనం, గొప్పతనం గురించి చెబతారని అలాంటి వ్యక్తి సతీమణి ప్రశాంతిరెడ్డిపై వైసీపీ నాయకుడు ప్రసన్న కుమార్ రెడ్డి అత్యంత అసభ్యకరంగా మాట్లాడటం దారుణమన్నారు. “కన్యలను తెచ్చి పెళ్లిల్లు చేసే బ్రోకర్ అయ్యేవాడిని ప్రభాకర్‌రెడ్డి గారు అడిగి ఉంటే సలహా ఇచ్చేవాడిని” అని మాట్లాడటానికి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి మనసెలా వచ్చింది? ఒక నియోజకవర్గ సమస్యల మీద మాట్లాడండి! ఒక ప్రజాప్రతినిధిగా ఏదైనా అవినీతి చేశారనిపిస్తే మాట్లాడండి! అంతేగానీ, ఒక మహిళ వ్యక్తిత్వాన్ని హననం చేసే హక్కు మీకు ఎవరిచ్చారు? అలాంటి నీచమైన మాటలు మాట్లాడిన వ్యక్తి ఇంటి వద్దకు, హెలికాప్టర్‌లో వచ్చి జగన్ పలకరించడానికి వస్తే... నెల్లూరు ప్రజల గుండెలు మండిపోయాయి. అసహ్యించుకుంటూ జగన్ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. రాయలసీమలో బడా బడా ఫ్యాక్షనిస్టులు కూడా సాటి స్త్రీని అవమానించరు. కానీ తన రాజకీయ ప్రయోజనాల కోసం జగన్‌రెడ్డి తన సొంత సోదరి షర్మిళ చీర రంగును ప్రస్తావించి మరీ అవమానించాడు. సొంత పార్టీ నాయకులతో తిట్టించాడు. ఆఖరికి, కన్న తల్లి విజయలక్ష్మిని కూడా వ్యక్తిత్వహననానికి గురిచేస్తూ సోషల్ మీడియా ద్వారా దాడి చేయించారు. ఇది ఒక నాయకుడికి ఎంత దౌర్భాగ్యమైన స్థితి? మరోవైపు, చిన్నప్పటి నుండి తనను ఎత్తుకొని పెంచిన బాబాయి కూతురు, చెల్లి సునీత... బాబాయిని దారుణంగా హత్య చేస్తే, “అన్నా, నాకు న్యాయం కావాలి, విచారణ జరిపించు” అని ఆమె అడిగితే... ఆమె వ్యక్తిత్వాన్ని హననం చేస్తూ, ఆమెను హంతకురాలుగా చిత్రీకరిస్తూ కథనాలు ప్రచారం చేశారు. సొంత కుటుంబంలోని మహిళలకే ఈ దుస్థితి తెచ్చిన జగన్, బయటి మహిళలను ఎలా గౌరవిస్తారు? చంద్రబాబునాయుడు నుంచి పవన్ కళ్యాణ్ వరకు, ఎవరి భార్యలనూ వదలకుండా వ్యక్తిగతంగా మాటల దాడులు చేయించారు. స్త్రీలను ఇంతగా అవమానించిన పార్టీని, మహిళలు అసహ్యించుకుని, చీపుర్లతో తరిమినట్టు ఓటు వేసి బుద్ధి చెప్పారు. కనీసం ఆ 11 మంది ఎమ్మెల్యేలు కూడా తమకు ఇష్టం లేనట్లుగా వీళ్ళు ఇలాంటి పనులు చేస్తూ మారకపోయేసరికి, జనమే జగన్‌కు దూరంగా వస్తున్నాడని తెలిసి, ఇళ్ళల్లో నుండి బయటికి రాలేదు. ఒకప్పుడు కడపకు దీటుగా వైసీపీకి బలమైన కంచుకోటగా నిలిచిన అదే నెల్లూరు... గత ఎన్నికల్లో వైసీపీకి బుద్ధి చెప్పింది. ఇప్పుడు జగన్ వస్తే ముఖం చాటేసింది. ఆఖరికి గ్రాఫిక్స్‌తో నెల్లూరులో బంగారుపాళ్యం జనాన్ని చూపించుకోవాల్సిన దుస్థితికి దిగజారింది. మహిళల కన్నీటిలో వైసీపీ కొట్టుకుపోవడం ఖాయమని అని అన్నారు.

# పొన్నూరు పరిసర గ్రామాలకు ఫ్రీ బస్సులు వచ్చేనా




**గుంటూరు, మేజర్ న్యూస్:** ఆగస్టు 15వ తేది నుంచి ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచితబస్సు ప్రయాణం అందుబాటులోకి రానున్నందున పొన్నూరు డిపో నుంచి గతంలో నడిపి రద్దు చేసిన అన్ని గ్రామీణ బస్సుసర్వీసులను తిరిగి కొనసాగించాలని మహిళలు ఆశగా ఎదురు చూస్తున్నారు. పొన్నూరు డిపో నుండి గతంలో నడిపిన పొన్నూరు టూ కొల్లిమర్ల, పొన్నూరు టూ జూపూడి, పొన్నూరు టూ ఆరెమండ, పొన్నూరు టూ వలివేరు తెనాలి, పొన్నూరు టూ నడిగడ్డపాలెం తెనాలి, పొన్నూరు టూ చేరుకుపల్లి, పొన్నూరు టూ పెదనండిపాడు, పొన్నూరు టూ వల్లూరు చివరి బస్సు ట్రిప్పు, పొన్నూరు టూ ఈటికంపాడు, పొన్నూరు టూ కోమలి కర్లపాలెం, పొన్నూరు టూ గోపాపురం తదితర గ్రామీన సర్వీస్ లన్నింటిని పునరుద్దరణ చేయటం తో పాటు కాకుమాను, బోడిపాలెం వైపు ట్రిప్పులు అదనంగా నడపాల్చి ఉంది గుంటూరు నుండి పొన్నూరు, చీరాలవైపు పల్లెవేలుగు, ఎక్సప్రెస్ బస్సులు పెంచాల్చి వస్తుంది ఏది ఏమైనా గ్రామీన ప్రాంతాలకు బస్సు సర్వీసులు నడపనిచో ప్రభుత్వం నకు మహిళలనుంచి విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది